# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

ఆదివారం, హైదరాబాద్ 05.05.2025 | 24 క్యారెట్లు 89,668.00 | కిలో వెండి 1,07,787.00 | 32 °C | సంపుటి:3 | సంచిక:184

www.vishalabharati.com


## భారత్‌పై దాడికి పాల్పడిన వారికి గట్టి సమాధానం

- మోదీ వర్కింగ్ స్టయిల్, దృఢ సంకల్పం అందరికీ తెలిసిందే
- ప్రజలు ఏదైతే కోరుకుంటున్నారో అది జరిగి తీరుతుంది
- దేశ రక్షణ శాఖ మంత్రిరాజ్‌నాథ్ సింగ్

విశాల భారతి, స్టేట్ బ్యూరో:



భారత్‌పై దాడికి తెగించిన వారికి గట్టి సమాధానం ఇచ్చే బాధ్యత దేశ రక్షణ శాఖ మంత్రిగా తనకుందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఈనెల 22న తేదీన జమ్మూకశ్మీర్‌లో 26 మంది టూరిస్టులను ఉగ్రవాదులు అత్యంత కిరాతకంగా మట్టుబెట్టిన నేపథ్యంలో రక్షణ శాఖ మంత్రి తాజా వ్యాఖ్యలు చేశారు. ఆదివారంనాడిక్కడ జరిగిన సంస్కృతి

..మిగతా 2 లో

## దేశంలో క్రీడలకు పెరుగుతున్న ప్రాధాన్యత

- ఎంత ఆడితే అంత షైన్ అవుతారు
- భారతదేశం క్రమంగా పటిష్ట క్రీడా సంస్కృతి
- తొలిసారిగా జాతీయ క్రీడలకు బిహార్ ఆతిథ్యం
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

విశాలభారతి,స్టేట్ బ్యూరో:



భారతదేశంలో క్రీడలకు పెరుగుతున్న ప్రాధాన్యతను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసించారు. భారతదేశం క్రమంగా పటిష్ట క్రీడా సంస్కృతి దిశగా పురోగమిస్తోందన్నారు. ఎంతగా క్రీడా సంస్కృతి విస్తరిస్తుందో, అంతగా ఇండియా సాఫ్ట్ పవర్ పెరుగుతుందని, ఎంత ఆడితే అంత షైన్ అవుతారని క్రీడాకారులకు దిశానిర్దేశం చేశారు. తొలిసారిగా జాతీయ

..మిగతా 2 లో

## కూటమి 243 సీట్లలో పోటీ

- మేం ఐక్యంగా ఉన్నాం
- ప్రతి సీటుకూ గట్టిపోటీ ఇస్తాం
- ఎన్డీయేను ఓడిస్తాం
- ఇండియా కూటమి భాగస్వాములంతా బూత్ స్థాయి పని చేయాలి
- రాష్ట్రీయ జనతాదళ్ ఎంపీ మనోజ్ ఝా



..మిగతా 2 లో

## మిస్ వరల్డ్ పోటీలకు ముస్తాబైన హైదరాబాద్

72వ మిస్ వరల్డ్ పోటీలకు విశ్వనగరం హైదరాబాద్ సిద్ధమవుతోంది. ఈ పోటీ కోసం ప్రపంచ దేశాలన్నీ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నాయి. ఇంతకూ ఇండియా లో ఎన్నిసార్లు మిస్ వరల్డ్ పోటీలు జరిగాయి.. ఇప్పటి వరకు ఎన్ని మిస్ వరల్డ్ కిరీటాలు భారత్‌కు దక్కాయి... ఇండియాకు మిస్ వరల్డ్ కిరీటాలు అందించిన ఆ అందాల రాణులు ఎవరు... ప్రపంచ వ్యాప్తంగా అన్నీ దేశాలు ఎంతో ఆసక్తిగా చూసే అతిపెద్ద కార్యక్రమాలల్లో మిస్ వరల్డ్ పోటీలు ఒకటి. కోట్లాదిమంది ఈ వేడుకలను చూసేందుకు ఎదురు చూస్తుంటారు. ఇలాంటి క్రేజీ వేడుకలకు ఈసారి హైదరాబాద్ ఆతిథ్యం ఇవ్వబోతోంది. ఇప్పటికే విశ్వనగరంగా పేరొందిన భాగ్యనగరం పేరు మిస్ వరల్డ్ వేడుకలతో మరోసారి ప్రపంచ వ్యాప్తంగా మారుమ్రోగుతోంది.

- 1996లో తొలిసారి మిస్ వరల్డ్ పోటీలకు భారత్ ఆతిథ్యం
- ఈ నెల 10 నుంచి 31 వరకు పోటీలు
- 10న గచ్చిబౌలి స్టేడియంలో ప్రారంభోత్సవం
- 13న చార్మినార్, లాడ్ బజార్‌లో హెరిటేజ్ వాక్
- 120 దేశాల ప్రతినిధులు పాల్గొంటున్నారు
- 150 పైగా దేశాల్లో ఈ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం
- ఇప్పటికే అందగత్తెలు ఒక్కొక్కరుగా రాక
- పోటీలతో తెలంగాణ కల్చర్‌ను ప్రపంచ దేశాలకు తెలియజేశాలని ప్రభుత్వ సంకల్పం
- 31న ఫైనల్స్ ఆ రోజే విజేత ప్రకటన



విశాలభారతి,స్టేట్ బ్యూరో :

మిస్ వరల్డ్ పోటీలకు ఆతిథ్యం ఇవ్వడం భారత్‌కు కొత్త కాదు. గతంలో బెంగళూరు, ముంబైలో ఈ ఈవెంట్స్ జరిగాయి. 1996లో తొలిసారి మిస్ వరల్డ్ పోటీలకు భారత్ అతిథ్యమిచ్చింది. అప్పుడు బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో ఈ ఈవెంట్ జరిగింది. అమిత్ బచ్చన్‌కు చెందిన ఏబీసీఎల్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. మిస్ వరల్డ్ 2025 పోటీల్లో పాల్గొనేందుకు వివిధ దేశాల సుందరీమణులు హైదరాబాద్‌కు చేరుకుంటున్నారు. కొన్ని రోజుల్లో జరగనుండటంతో ప్రపంచ దేశాల అందగత్తెలు ఒక్కొక్కరుగా అడుగుపెడుతున్నారు. ఇప్పటికే పలు దేశాల బ్యూటీలు భాగ్యనరంలో వాలిపోయారు. తాజాగా మిస్ బ్రెజిల్ జెస్సికా స్కాండియుజి పెద్నగరానికి చేరుకున్నారు. శంషాబాద్ ఎయిర్ పోర్టులో ఈ ముద్దుగుమ్మకు తెలంగాణ సంస్కృతి, సంప్రదాలతో అధికారులకు ఘన స్వాగతం పలికారు. ఈ నెల 10వ తేదీ నుంచి 31వ తేదీ వరకు హైదరాబాద్ వేదికగా మిస్ వరల్డ్ పోటీలు జరగనున్న విషయం తెలిసిందే. ఇందులో 120 దేశాల ప్రతినిధులు పాల్గొనడమే కాకుండా 150 పైగా దేశాల్లో ఈ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం కానుంది. ఈ పోటీల ద్వారా తెలంగాణ కల్చర్‌ను ఇతర దేశాలకు తెలిసేలా చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. తెలంగాణ పర్యాటక శాఖ దీనికోసం ఏర్పాట్లు చేస్తోంది. ఈ నెల ఎనిమిదో తేదీ

..మిగతా 2 లో

## 8న హైడ్రా పోలీస్ స్టేషన్ ప్రారంభం

- బుద్ధభవన్‌లోని హైడ్రా ప్రధాన కార్యాలయం పక్కనే ప్రత్యేక పోలీస్ స్టేషన్
- ఫిర్యాదుల సంఖ్య పెరిగేకొద్దీ ఠాణాల సంఖ్య పెరుగుతుంది
- ఆక్రమణల కూల్చివేతపై దూకుడు
- ఆక్రమణదారులను జైలుకు పంపిస్తాం
- హైడ్రా కమిషనర్ రంగనాథ్

విశాలభారతి,స్టేట్ బ్యూరో:

ప్రభుత్వ భూములు, చెరువులు, పార్కులు, పేదల ఇళ్ల స్థలాలు, రహదారులను ఆక్రమించే వారిపై, ఇసుక అక్రమ రవాణా, చెరువులు, బహిరంగ ప్రదేశాల్లో నిర్మాణ వ్యర్థాలను వేసే వారిపై హైడ్రా కఠినంగా వ్యవహరించబోతోంది. అలాంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి జైలుకు పంపడమే లక్ష్యంగా ఈ నెల 8న బుద్ధభవన్‌లోని హైడ్రా ప్రధాన కార్యాలయం పక్కనే ప్రత్యేక పోలీస్ స్టేషన్‌ను (హైడ్రా స్పెషల్ పోలీస్ స్టేషన్ను) అందుబాటులోకి తీసుకొస్తోంది. ఆక్రమణల



..మిగతా 2 లో



## 28ఏళ్ల యోగా గురువు కన్నుమూత

- స్వామి శివానంద మృతి యోగా రంగానికి తీరని లోటు
- ప్రధాని మోదీ, యోగి ఆదిత్యనాథ్ సంతాపం

2 లో

## ఆర్టీసి కార్మకులతో చర్చలకు సిద్ధం ఉన్నాం

- 5, 6 తేదీల్లో ఎప్పుడు వచ్చినా ఒకే
- ప్రభుత్వ ఆర్థిక స్థితిని భట్టి ఆర్టీసి కార్మకులు సహకరించాలి
- రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

ఆర్టీసి కార్మకులు సమ్మెకు పిలుపు నివ్వడంతో వారితో తెలంగాణ ప్రభుత్వం చర్చలకు సిద్ధమైంది. ఈ క్రమంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ.. ఆర్టీసి కార్మికులతో చర్చలకు సిద్ధమని ప్రకటించారు. సంస్థ పరిరక్షణ, కార్మికుల సంక్షేమం, ప్రయాణికుల సౌకర్యంపైనే ఆర్టీసీ



..మిగతా 2 లో

## ప్రపంచ యాత్రికుడు అన్వేశ్‌పై కేసు నమోదు

- 300 కోట్లు దోచేశారని డీజీపీపైనా అన్వేశ్ ఆరోపణలు
- అధికారుల విశ్వసనీయతను దెబ్బతీసేలా ప్రభుత్వం మీద వ్యతిరేకత, ద్వేషాన్ని కలిగించేలా తన వీడియోలు
- అవాస్తవ, తప్పుడు సమాచారం ప్రచారం చేస్తున్నారంటూ పోలీసుల ఎఫ్ఐఆర్



విశాలభారతి, స్టేట్ బ్యూరో;

ప్రముఖ యూట్యూబర్, ప్రపంచ యాత్రికుడు అన్వేశ్ (నా అన్వేషణ) మీద సైబరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. తెలంగాణ డీజీపీ జితేందర్,

..మిగతా 3 లో

## ఆపరేషన్ కగార్ ఆగదు

- మావోయిస్టులతో చర్చల ప్రసక్తే లేదు
- వారు ఆయుధాలు వీడి లొంగిపోవాల్సిందే
- నక్సల్ హింసలో ఎందరో నాయకులు, పోలీసులు, అమాయక గిరిజనులు చనిపోయారు
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

మావోయిస్టులతో చర్చల ప్రసక్తే లేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. ఆపరేషన్ కగార్ ఆగదని, మావోయిస్టులు ఆయుధాలు వీడాల్సిందేనని, లొంగిపోవాల్సిందేనని తేల్చిచెప్పారు. తుపాకీ వదిలిపెట్టేవరకు మావోయిస్టులతో చర్చల ఊసే ఉండదన్నారు. తుపాకీతో అమాయకులను

..మిగతా 3 లో

## భారత్‌పై దాడి చేయాలంటే భయపడాలి

- వంద సార్లు ఆలోచించేలా పాకిస్థాన్‌పై చర్యలుండాలి
- దేశాన్ని ఐక్యంగా ఉంచడం కోసం ద్వేషాన్ని కాకుండా ప్రేమ, శాంతిని పెంపొందించాలి
- పాకిస్థాన్ నుంచి ఉగ్రవాదులు వచ్చి భారత ప్రజలను చంపుతే ఎప్పటికీ అంగీకరించబడ లేదు
- ఎంపి అసదుద్దీన్ ఓవైసీ



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

భారత్‌పై దాడి చేయాలంటే వంద సార్లు ఆలోచించేలా పాకిస్థాన్‌పై చర్యలుండాలని

..మిగతా 3 లో

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
ఆదివారం,
05.05.2025
హైదరాబాద్
epaper:vishalabharathi.com
www.vishalabharathi.com



# దేశంలో క్రీడలకు పెరుగుతున్న ప్రాధాన్యత

తరువాయి బాగం



క్రీడలకు బీహార్ ఆతిథ్యం ఇస్తున్న ఖేలో ఇండియా యూత్ గేమ్స్ (KIYG)2025 సెవన్త్ ఎడిషన్‌ను ప్రధాన మంత్రి వర్చువల్ తరహాలో ఆదివారంనాడు ప్రారంభించారు. పాట్నాలో జరిగిన ఈ ప్రారంభోత్సవ వేడుకలో బీహార్ సీఎం నితీష్ కుమార్, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

బీహార్ క్రీడా ప్రతిభను ఈ సందర్భంగా ప్రధాని ప్రశంసించారు. రాష్ట్రానికి చెందిన యంగ్ క్రికెటర్ సూర్యవంశీ ఆటతీరును హైలైట్ చేస్తూ, వైభవ్ విజయం వెనుక అతని అంకితభావం ఉందని, క్రీడాకారులు వివిధ స్థాయిలో ఎంత ఎక్కువగా ఆడితే అంతగా రాణిస్తారని అన్నారు. జాతీయ ఐక్యత, సాంస్కృతిక మార్పిడికి క్రీడలు దోహదం చేస్తాయని, బీహారేతరులు కూడా ఈ క్రీడల్లో పాల్గొని బీహార్ సమున్నత సంస్కృతిని, మధురమైన వంటకాలను ఆస్వాదించాలని అన్నారు. ''మీరు గ్రౌండ్‌లో క్రీడాకారులు మాత్రమే కాదు, ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్ అంబాసిడర్లు కూడా '' అని పేర్కొంటూ అధికారికంగా క్రీడలు ప్రారంభమైనట్టు ప్రధాని ప్రకటించారు. పాట్నా, భగలత్‌పూర్, రాజ్‌గిర్ సహా 36 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన 6,000కు పైగా క్రీడాకారులు మే 15వ తేదీ వరకూ జరిగే ఈ మల్టీ స్పోర్ట్స్ ఈవెంట్‌లో పాల్గొంటున్నారు.

# మిస్ వరల్డ్ పోటీలకు ముస్తాబైన హైదరాబాద్

తరువాయి బాగం

వరకు పోటీలలో పాల్గొనే భామలు హైదరాబాద్ చేరుకోనున్నారు. ఈ నెల 10న గచ్చిబౌలి స్టేడియంలో ప్రారంభోత్సవం జరగనుంది. ఈ నెల 13 వ తేదీన చార్మినార్, లాడ్ బజార్‌లో అందగత్తెలతో హెరిటేజ్ వాక్ జరగనుంది. ఇక అదే రోజు చౌమొహల్లా ప్యాలెస్‌లో మ్యూజికల్ కాన్సర్ట్, వెల్‌కమ్ డిన్నర్ కోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి. మరుసటి రోజు నుంచి వరంగల్ వేయి స్తంభాల గుడి, అక్కడి కోట, రామప్ప ఆలయం సందర్శించనున్నారు. మరుసటి రోజు యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి టెంపుల్ సందర్శన ఉంటుంది.ఈ సందర్శనలో పోచంపల్లి లాంటి తెలంగాణలో ప్రసిద్ధమైన చీరలను కట్టనున్న తెలుస్తోంది. మహబూబ్ నగర్ జిల్లాలోని పిల్లల మర్రి, ఏకో టూరిజం పార్కు, రామోజీ ఫిల్మ్‌సిటీ, తెలంగాణ సచివాలయం, పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్, టీహబ్, శిల్పారామంను విజిట్ చేయనున్నారు. ఈ నెల 21న ఉప్పల్ స్టేడియంలో జరిగే మ్యాచ్ చూడనున్నారు. కట్టుదిట్టమైన భద్రత నడుమ వీరి పర్యటన కొనసాగనుంది. మే 31వ తేదీన ఫైనల్స్ జరగనున్నాయి. ఆ రోజే విజేత ఎవరు అనేది తేలనుంది.

మహానగరం ప్రపంచ సుందరీమణుల పోటీలకు ముస్తాబవుతోంది. రహదారులు, కూడళ్లు, పర్యాటక కేంద్రాలు, ముఖ్యమైన భవాలను అందంగా తీర్చిదిద్దేందుకు జీహెచ్ఎంసీ నడుంబిగించింది. అందాల భామలు, అతిథులు తిరిగే రహదారుల పై గుంతల్లేకుండా చూసుకోవడం, లేన్ మార్కింగ్, కాలిబాటలు, కూడళ్ల సుందరీకరణ, పచ్చదనం ఏర్పాట్లను యుద్ధప్రాతిపదిన పూర్తి చేయాలని కమిషనర్ ఆర్.వి. కర్ణన్ ఆదిశగా యంత్రాంగానికి ఆదేశాలు సైతం జారీ చేశారు. ఇప్పుడిప్పుడే ప్రపంచ సుందరి పోటీల్లో పాల్గొనేవారు ఇప్పటికే నగరానికి చేరుకోవడం ప్రారంభించారు.పోటీదారులు, అతిథులు శంషాబాద్ విమానాశ్రయం నుంచి నగరంలోకి చేరుకునే అన్ని రోడ్లను బల్దియా చక్కదిద్దుతోంది. అటువైపు వెళ్లే రోడ్లు, చుట్టుపక్కల ప్రాంతాలను ముస్తాబు చేయాలని నిర్ణయం తీసుకుంది. రోజంతా పారిశుద్ధ్య నిర్వహణకు జోనల్, సర్కిళ్ల స్థాయిలో కమిటీలు వేసింది. 151 కి.మీ. రోడ్లను కేంద్ర కార్యాలయం మ్యాపింగ్ చేసి, పర్యవేక్షణకు ఉన్నతాధికారులను బాధ్యులుగా నియమించింది.

# 8న హైడ్రా పోలీస్ స్టేషన్ ప్రారంభం

తరువాయి బాగం

కూల్చివేతపై దూకుడు ప్రదర్శించినట్టే ఆక్రమణదారులను జైలుకు పంపిస్తామంటూ హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. ఈ మేరకు ఆయన హైడ్రా పోలీస్ స్టేషన్ విధివిధానాలను వివరించారు. హైడ్రా ఇప్పటికే వందల ఎకరాల భూములను, పలు చెరువులు, పార్కులు, నాలాలు అన్యాక్రాంతం కాకుండా సంరక్షించిందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ వివరించారు. ఆయా ఆక్రమణలకు సంబంధించి వేర్వేరు ఠాణాల్లో 50కిపైగా కేసులు విచారణలో ఉన్నాయని వెల్లడించారు. హైడ్రా పోలీస్ స్టేషన్ అందుబాటులోకి వస్తే ఆయా కేసులన్నీ హైడ్రాకు బదిలీ అవుతాయని వివరించారు. కొత్త కేసులు వేగంగా నమోదవుతాయని రంగనాథ్ తెలిపారు. సమస్య మూలాల్లోకి వెళ్లి చెరువుల ఆక్రమణలను అడ్డుకోవడం, నకిలీ పత్రాలు(ఫేక్ డాక్యుమెంట్లు) సృష్టించి ప్రభుత్వ ఆస్తులను కొల్లగొడుతున్న అధికారులు, సిబ్బంది, ఆక్రమణదారులను పక్కా ఆధారాలతో జైలుకు పంపడమే లక్ష్యమని రంగనాథ్ తెలిపారు. ఏసీపీ ఆధ్వర్యంలో ఆరుగురు ఇన్‌స్పెక్టర్లు, 12 మంది సబ్ ఇన్‌స్పెక్టర్లు, 60 మంది కానిస్టేబుళ్లు ఉంటారని రంగనాథ్ వివరించారు. ఫిర్యాదుల సంఖ్య పెరిగేకొద్దీ ఠాణాల సంఖ్య పెరుగుతుందని వెల్లడించారు. ఆర్థిక నేరాల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ), సైబర్ నేరాల్లో సీసీఎస్ పోలీసులు దర్యాప్తు చేసినట్లుగా ఆక్రమణదారుల ఇళ్లు, ఆఫీసుల్లో హైడ్రా పోలీసులు ఆధారాల కోసం సోదాలు చేస్తారని, నేరంతో ముడిపడిన వస్తువులను స్వాధీనం చేసుకుంటారని కమిషనర్ రంగనాథ్ వెల్లడించారు.

చెరువుల ఆక్రమణ వ్యర్థాలను డంపింగ్ చేయడంతో మొదలవుతుందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. సెల్లార్ తవ్వకంలో వచ్చే మట్టి, కూల్చిన భవనాలకు సంబంధించిన వ్యర్థాలు, చెత్తతో చెరువులను పూడ్చటం, ఇళ్లు నిర్మించి అమ్మేయడం ఏళ్లుగా జరుగుతోందని వివరించారు. అధికారులు ఫిర్యాదు చేస్తే స్థానిక పోలీసులు అప్పుడప్పుడు డ్రైవర్లపై కేసు నమోదు చేస్తుంటారని తెలిపారు. హైడ్రా మాత్రం సమస్య మూలాల్లోకి వెళ్తుందని వెల్లడించారు. హైడ్రా ఠాణా అందుబాటులోకి వస్తే నిర్మాణ సంస్థలు, చెరువులను పూడ్చే వాహనాల యజమానులు, ఆక్రమణదారులను వేర్వేరు చట్టాల కింద జైలుకు పంపిస్తారని రంగనాథ్ వెల్లడించారు.

# 28ఏళ్ల యోగా గురువు కన్నుమూత

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
**ప్రముఖ యోగా గురువు, పద్మశ్రీ అవార్డు గ్రహీత స్వామి శివానంద (128) తుదిశ్వాస విడిచారు. వారణాసిలోని నివాసంలో ఆయన కన్నుమూసినట్లు సన్నిహితులు వెల్లడించారు. శివానంద మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోదీ, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సహ పలువురు ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మృతి యోగా రంగానికి తీరని లోటుగా పేర్కొన్నారు.1896 ఆగస్టు 8న అవిభాజ్య భారత్‌లోని సిల్హెట్(ప్రస్తుతం బంగ్లాదేశ్‌లో ఉంది) జిల్లాలో నిరుపేద కుటుంబంలో స్వామి శివానంద జన్మించినట్లు వారి శుష్యులు వెల్లడించారు. ఆరేళ్ల వయసులోనే శివానంద తల్లిదండ్రులు మరణించారు. దీంతో ఆయన బంగాల్లోని ఓ ఆశ్రమంలో పెరిగారు. గురు ఓంకారానంద గోస్వామి ఆయనను పెంచి పెద్ద చేయడమేగాక, యోగా వంటి ఆధ్యాత్మిక విషయాలను బోధించారు. ఈ క్రమంలోనే తన జీవితాన్ని సమాజసేవకు అంకితం చేశారు. 50 ఏళ్లుగా పూరిలో 400-600 కుష్టు రోగులకు సేవ చేశారు. అయితే యోగా రంగానికి చేసిన కృషికి గాను 2022లో శివానంద, అప్పటి రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ చేతుల మీదుగా పద్మశ్రీ అవార్డును అందుకున్నారు.**

# ఆర్టీసి కార్మకులతో చర్చలకు సిద్ధం ఉన్నాం

తరువాయి భాగం

నడుస్తోందన్నారు. ప్రభుత్వ ఆర్థిక పరిస్థితులు దృష్టిలో పెట్టుకొని ఆర్టీసి కార్మికులు సహకరించాలని కోరారు. 5, 6 తేదీల్లో ఎప్పుడు వచ్చినా సమస్యలపై చర్చిస్తామని మంత్రి తెలిపారు. పదేళ్లుగా ఆర్టీసి నిర్వీర్యమైందని.. ఆర్టీసి ఇప్పుడిప్పుడే లాభాల బాటలో నడుస్తుందన్నారు. ఇలాంటి సమయంలో ఇబ్బందికర పరిస్థితులు తేవొద్దని మంత్రి పొన్నం అర్టీసి కార్మికులను కోరారు. కాగా, తెలంగాణ వ్యాప్తంగా మే 7 నుండి ఆర్టీసి కార్మికుల నిరవధిక సమ్మెకు పిలుపునిచ్చిన సంగతి తెలసిందే. ఆర్టీసి పరిరక్షణ, విలీన ప్రక్రియ పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ.. మే 6 అర్ధరాత్రి నుంచి ఆర్టీసీ బస్సులు బంద్ కానున్నట్లు కార్మికులు ప్రకటించారు.

# దేశంలో మొదటిసరిగా జీనోమ్-ఎడిటెడ్ వరి రకాలను అభివృద్ధి

- దేశ వ్యవసాయ రంగానికి ఒక సువర్ణావకాశం
- పెద్ద సంఖ్యలో శాస్త్రవేత్తలు, రైతులు హాజరు
- రైతులు శ్రేయస్సు వైపు
- దేశం పయనిస్తోంది..
- భారతదేశాన్ని ప్రపంచానికి ఆహార బుట్టగా మార్చడం అవసరం
- కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్




**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ భారతదేశంలో అభివృద్ధి చేసిన రెండు జీనోమ్ఎడిటెడ్ వరి రకాలను మే 4వ తేదీ 2025 ఆదివారం ప్రకటించారు. దీంతో జీనోమ్ఎడిటెడ్ వరి రకాలను అభివృద్ధి చేసిన ప్రపంచంలోనే మొట్టమొదటి దేశంగా భారతదేశం అవతరించింది. కొత్త జీనోమ్ రకాలు అధిక ఉత్పత్తి, వాతావరణ అనుకూలత, నీటి సంరక్షణలో విప్లవాత్మక మార్పులకు అవకాశం కల్పిస్తాయి. "ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో, భారతదేశం శాస్త్రీయ పరిశోధనలో చారిత్రాత్మక మైలురాయిని సాధించింది" అని శివరాజ్ సింగ్ చౌహాన్ ఈ సందర్భంగా అన్నారు."ప్రధానమంత్రి మార్గదర్శకత్వంలో, వ్యవసాయ పరిశోధనకు కొత్త దిశానిర్దేశం చేయబడింది" అని చౌహాన్ అన్నారు. "ఇది దేశ వ్యవసాయ రంగానికి ఒక సువర్ణావకాశం" అని తెలిపారు."ఈ కొత్త రకాలు రెండవ హరిత విప్లవాన్ని ప్రకటించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తాయి" అని చౌహాన్ నొక్కి చెప్పారు.

కేంద్ర వ్యవసాయం, రైతు సంక్షేమ మంత్రి కూడా అయిన శివరాజ్ సింగ్ చౌహాన్ ఈరోజు న్యూఢిల్లీలోని NASC కాంప్లెక్స్‌లోని భారతరత్న సి. సుబ్రమణ్యం ఆడిటోరియంలో భారతదేశంలో రెండు జన్యుసవరించిన వరి రకాలని ప్రకటించారు. ఇది శాస్త్రీయ పరిశోధన, ఆవిష్కరణ రంగంలో కొత్త ఆరంభాన్ని సూచిస్తుంది. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో శాస్త్రవేత్తలు, రైతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా శివరాజ్ సింగ్ చౌహాన్ మాట్లాడుతూ, "ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో, అభివృద్ధి చెందిన దేశం దిశగా భారతదేశపు దార్శనికత సాకారమౌతుంది. ఇంకా రైతులు శ్రేయస్సు వైపు దేశం పయనిస్తోంది.. నేటి విజయం సువర్ణాక్షరాలతో లిఖించబడుతుంది. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ సందర్భంగా, వ్యవసాయ సవాళ్లను అధిగమించడానికి ఆధునిక పద్ధతులను అవలంబించాలని ప్రధానమంత్రి మోదీ రైతులకు పిలుపునిచ్చారు. ఆయన మాటలతో ప్రేరణ పొందిన ఐసిఎఆర్ శాస్త్రవేత్తలు ఈ కొత్త రకాలను సృష్టించడం ద్వారా వ్యవసాయ రంగంలో అసాధారణ విజయాలు సాధించారు." అని కేంద్రమంత్రి చెప్పారు.

ఈ కొత్త పంటల అభివృద్ధి ఉత్పత్తిని పెంచడమే కాకుండా పర్యావరణ పరంగా సానుకూల ఫలితాలను ఇస్తుందని కేంద్ర మంత్రి అన్నారు. ఇది నీటిపారుదల నీటిని ఆదా చేస్తుంది.. గ్రీన్ హౌస్ వాయు ఉద్గారాలను తగ్గిస్తుంది, తద్వారా పర్యావరణ ఒత్తిడిని తగ్గిస్తుంది. పెరిగిన ఉత్పత్తి, పర్యావరణ పరిరక్షణ అనే రెండు ప్రయోజనాలను పొందడానికి ఇది ఒక అద్భుతమైన ఉదాహరణ అని వ్యవసాయ శాఖ మంత్రి స్పష్టం చేశారు. రాబోయే కాలంలో, ఆహార భద్రతను నిర్ధారించడం, పోషకమైన ఉత్పత్తిని పెంచడం, ఇంకా భారతదేశం ఇంకా ప్రపంచం రెండింటికీ ఆహారాన్ని అందించడం, భారతదేశాన్ని ప్రపంచానికి ఆహార బుట్టగా మార్చడం అవసరమని చౌహాన్ నొక్కి చెప్పారు. "మా ప్రయత్నాలు ఏటా 48,000 కోట్ల విలువైన బాస్మతి బియ్యం ఎగుమతికి దారితీశాయని మేము గర్విస్తున్నాము" అని ఆయన పేర్కొన్నారు.

సోయాబీన్, అర్హార్, కంది, కాయధాన్యాలు, ఉరద్, నూనె గింజలు ఇంకా పప్పుధాన్యాల ఉత్పత్తిని పెంచడానికి మరిన్ని చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని కూడా మంత్రి గుర్తు చేశారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి "మైనస్ 5 అండ్ ప్లస్ 10" ఫార్ములాను కూడా ప్రవేశపెట్టారు. ఇది వరి సాగు విస్తీర్ణాన్ని 5 మిలియన్ హెక్టార్లకు తగ్గించడంతో పాటు అదే ప్రాంతంలో వరి ఉత్పత్తిని 10 మిలియన్ టన్నులకు పెంచడం అని వివరించారు. ఇది పప్పుధాన్యాలు ఇంకా నూనె గింజల సాగుకు అవసరమైన స్థలాన్ని(పొలాల్ని) ఖాళీ చేస్తుంది అని కూడా తెలిపారు. రైతులు, ముఖ్యంగా యువ రైతులు అధునాతన వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని కేంద్రమంత్రి కోరారు. "వ్యవసాయ పరిశోధనను రైతుల వద్దకు తీసుకెళ్లాలి. వ్యవసాయ శాస్త్రవేత్తలు, రైతులు కలిసి వచ్చినప్పుడు, అద్భుతాలు జరుగుతాయి" అని చౌహాన్ అన్నారు. కేంద్ర వ్యవసాయం, రైతు సంక్షేమ శాఖ సహాయ మంత్రి భగీరథ్ చౌదరి శాస్త్రవేత్తలను వర్చువల్‌గా అభినందించారు. ICAR ఈరోజు ప్రకటించిన కొత్త రకాలు భారత వ్యవసాయానికి గేమ్‌ఛేంజర్ కాగలవని DA&FW, MoEF&CC కార్యదర్శి దేవేష్ చతుర్వేది అన్నారు.

ఇక, కొత్తగా తయారు చేసిన ఈ రెండు వరి వంగడాల విషయానికొస్తే, ICAR భారతదేశంలో మొట్టమొదటి జన్యుసవరణ బియ్యం రకాలైన DRR రైస్ 100 (కమ్లా), పూసా DST రైస్ 1 లను అభివృద్ధి చేసింది. ఈ రకాలు అధిక ఉత్పత్తి, వాతావరణ అనుకూలత ఇంకా నీటి సంరక్షణ పరంగా విప్లవాత్మక మార్పులను తీసుకువచ్చే సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. ఈ కొత్త రకాలను CRISPRCas ఆధారంగా జన్యుసవరణ సాంకేతికతను ఉపయోగించి అభివృద్ధి చేశారు. ఇది విదేశీ DNA ని జోడించకుండా జీవి యొక్క జన్యు పదార్థంలో కచ్చితమైన మార్పులను చేస్తుంది.

2018లో, ICAR జాతీయ వ్యవసాయ శాస్త్ర నిధి కింద రెండు ప్రధాన వరి రకాలను సాంబా మహసూరి ఇంకా MTU 1010 మెరుగుపరచడానికి జన్యుసవరణ పరిశోధనను ప్రారంభించింది. ఈ పరిశోధన ఫలితం ఈ క్రింది ప్రయోజనాలను అందించే రెండు అధునాతన రకాలు సృష్టికి సాధ్యమైంది: వీటిలో.. 1. దిగుబడిలో 19% పెరుగుదల. 2. గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలలో 20% తగ్గింపు. 3. 7,500 మిలియన్ క్యూబిక్ మీటర్ల నీటిపారుదల నీటిని ఆదా చేయడం. 4. కరువు, లవణీయత ఇంకా వాతావరణ ఒత్తిళ్లకు మెరుగైన సహనం ఈ విత్తనాలు కలిగి ఉంటాయి. ఈ రెండు కొత్త విత్తనాల లక్షణాలలో ప్రధానమైనవి.

ఇక, DRR రైస్ 100 (కమల) రకాన్ని సాంబా మహసూరి (BPT 5204) ఆధారంగా హైదరాబాద్‌లోని ICARIIRR అభివృద్ధి చేసింది. దీని లక్ష్యం పానికిల్‌కు ధాన్యాల సంఖ్యను పెంచడం ఇంకా ఇది 20 రోజుల ముందు (~130 రోజులు) పరిపక్వం చెందుతుంది. దీని తక్కువ వ్యవధి కారణంగా, ఇది నీరు, ఎరువులను ఆదా చేయడంలో సహాయపడుతుంది. అంతేకాదు, మీథేన్ వాయు ఉద్గారాలను తగ్గిస్తుంది. దీని కాండం బలంగా ఉంటుంది. గాలికి త్వరగా కింద పడిపోదు. బియ్యం నాణ్యత అసలు రకం సాంబా మహసూరిని పోలి ఉంటుంది ఇక, రెండవ రకం, పూసా DST రైస్ 1, MTU 1010 ఆధారంగా న్యూఢిల్లీలోని ICARIARI ద్వారా అభివృద్ధి చేయబడింది. ఈ రకం ఉప్పు, ఆల్కలీన్ నేలల్లో దిగుబడిని 9.66% నుండి 30.4% వరకు పెంచుతుంది. ఉత్పత్తిలో 20% వరకు పెరుగుదలకు అవకాశం ఉంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ (జోన్ VII), ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ (జోన్ V), ఒడిశా, జార్ఖండ్, బీహార్, ఉత్తరప్రదేశ్ ఇంకా పశ్చిమ బెంగాల్ (జోన్ III) వంటి రాష్ట్రాల కోసం ఈ రకాలను అభివృద్ధి చేశారు. ఈ రకాల అభివృద్ధికి ముఖ్య ఉద్దేశ్యం ఏంటంటే.. భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మారడం, ఇంకా స్థిరమైన వ్యవసాయాన్ని ప్రోత్సహించడం అనే లక్ష్యం వైపు ఒక ముఖ్యమైన అడుగు. 202324 బడ్జెట్‌లో, వ్యవసాయ పంటలలో జన్యు సంకలనం కోసం భారత ప్రభుత్వం ₹500 కోట్లు కేటాయించింది. నూనెగింజలు ఇంకా పప్పుధాన్యాలు సహా అనేక పంటలకు ICAR ఇప్పటికే జన్యు సంకలన పరిశోధనను ప్రారంభించింది.

# ఇండియా కూటమి 243 సీట్లలో పోటీ

**విశాల భారతి, స్టేట్ బ్యూరో:**



ఎంపీ మనోజ్ ఝా ఆదివారంనాడు ప్రకటించారు. మహాకూటమిలో ఆర్జేడీ, కాంగ్రెస్, సీపీఐ, సీపీఐ (ఎంఎల్), వికాస్‌షీల్ ఇన్సాన్ పార్టీ (వీఐపీ) ఉన్నాయి. శనివారంనాడిక్కడ కూటమి నేతలతో జరిగిన కీలక సమావేశానంతరం మీడియాతో మనోజ్ ఝా మాట్లాడుతూ, ఎన్డీయేను ఓడించేందుకు ఇండియా కూటమి భాగస్వాములంతా బూత్ స్థాయి నుంచి కలిసికట్టుగా పనిచేయనున్నట్టు చెప్పారు. ''మేం ఐక్యంగా ఉన్నాం. ప్రతి సీటుకూ గట్టిపోటీ ఇస్తాం. ఎన్డీయేను ఓడిస్తాం'' అని చెప్పారు. కార్మికుల హక్కుల కోసం దేశవ్యాప్తంగా మే 20న జరుగనున్న వర్కర్స్ స్ట్రైక్‌కు ఇండియా కూటమి మద్దతిస్తుందని, సంఘీభావం తెలుపుతుందని తెలిపారు. బీహార్ మహాకూటమికి నాయకత్వం విషయంలో వస్తున్న ఊహాగానాలను మనోజ్ ఝా కొట్టివేశారు. తేజస్వి యాదవ్ నాయకత్వం విషయంలో ఎలాంటి వివాదం లేదన్నారు. సరైన సమయంలో ప్రకటన వెలువడుతుందని, ఇందుకు అందరూ కట్టుబడి ఉన్నారని చెప్పారు. కులగణనపై అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ, అది తమ కూటమి ప్రధాన డిమాండ్ అని చెప్పారు. ఈరోజుకూ అది తమ ప్రధాన అంశమేనని అన్నారు. కులగణన జరిగేంతవరకూ తమ ఫోకస్ దానిపైనే ఉంటుందని, షేర్ చేసిన డాటా సరైనదేనా అనే విషయంలో ఒక కన్నేసి ఉంచుతామని వివరించారు.

దేశంలో ఇటీవల జరిగిన ఉగ్రవాద సంబంధిత ఘటనలను మనోజ్ ఝా ఖండించారు. జాతీయ భద్రతకు తమ పార్టీ కట్టుబడి ఉంటుందన్నారు. ఇందులో ఎలాంటి రాజీకి తావులేదని స్పష్టంచేశారు. కాగా, ఈ ఏడాది చివర్లో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉన్నాయిపనిచేయనున్నట్టు చెప్పారు.

# భారత్‌పై దాడికి పాల్పడిన వారికి గట్టి సమాధానం

తరువాయి బాగం

జాగరణ్ మహోత్సవ్‌లో ఆయన మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్కింగ్ స్టయిల్, దృఢ సంకల్పం అందరికీ తెలిసిందనేనని, మోదీ నాయకత్వంలో ప్రజలు ఏదైతే కోరుకుంటున్నారో అది జరిగి తీరుతుందని పరోక్షంగా పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతిచర్యలను ప్రస్తావిస్తూ అన్నారు.

పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఆ క్రమంలో భారత్ ఏ క్షణమైన తమ దేశంపై దాడికి దిగుతోందంటూ పాకిస్థాన్‌లో ఓ విధమైన ఆందోళన వ్యక్తమవుతోంది. అలాంటి వేళ త్రివిధ దళాలలోని ఇద్దరు అధిపతులతో ప్రధాని మోదీ వరుసగా సమావేశమయ్యారు. ఆదివారం న్యూఢిల్లీలో ప్రధాని మోదీ ఏయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీతి సింగ్‌తో సమావేశమయ్యారు. సరిహద్దుల్లో ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ కీలక సమావేశం జరుగుతుండడం ప్రాధాన్యత సంతరించుకోంది.పహల్గాం ఉగ్రదాడి అనంతరం పాకిస్థాన్‌ను భారత్ అష్టదిగ్బంధనం చేస్తోంది. విడతల వారీగా తీసుకుంటున్న పలు నిర్ణయాలతో పాక్‌ను ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. అయితే భారత్ ఎప్పుడు దాడి చేస్తోందనని పాకిస్థాన్ వణుకుతోంది. మరోవైపు భారత్ చర్యలపై ప్రధాని మోదీ వరుసగా ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహిస్తున్నారు. అందులోభాగంగా ఎయిర్ చీఫ్ మార్షల్ ప్రధాని మోదీ సమావేశమయ్యారు. ఇక శనివారం నేవీ చీఫ్ అడ్మిరల్ దినేష్ కే త్రిపాఠితో ప్రధాని మోదీ సమావశమైన సంగతి తెలిసిందే. ఈ సమావేశంలో అరేబియా సముద్రంలోని సరిహద్దులతోపాటు పలు కీలక అంశాలపై ఆయనతో ప్రధాని మోదీ చర్చించినట్లు తెలుస్తోంది.ఏప్రిల్ 22వ తేదీ జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రదాడి సందర్భంగా 26 మంది మరణించారు. ఈ దాడి వెనుక పాకిస్థాన్ ఉందనేందుకు బలమైన సాక్ష్యాలను భారత్ సంపాదించింది. వాటిని ప్రపంచం ముందు ఉంచింది. అంతేకాకుండా.. పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా పలు కీలక నిర్ణయాలు తీసుకొంది.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
ఆదివారం,
05.05.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com




# గ్రామ దేవతల పండుగ వేడుకల్లో పాల్గొన్న పెద్ది

**దేవురుప్పల, విశాలభారతి:**

మండలం,కడవెండి గ్రామంలో ఘనంగా నిర్వహించిన గంగాదేవికాటమరాజుల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న దేవరుప్పుల పిఏసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్. స్థానిక నాయకులు,గ్రామ పెద్దలు, మహిళలు,యువత ఆధ్వర్యంలో పండుగను సంప్రదాయపూర్వకంగా దేవతల పూజలు ,ఊరేగింపు, సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పెద్ది కృష్ణమూర్తి గౌడ్ గ్రామ దేవతలను దర్శించుకోగా యాదవ కులస్తులు స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,యువజన నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# కళ్యాణం వేడుకలో పాల్గొన్న ఝాన్సీరెడ్డి

**దేవురుప్పల,విశాలభారతి:**

మండలం,కడవెండి గ్రామంలో ఘనంగా నిర్వహించిన గంగాదేవికాటమరాజుల కళ్యాణ మహోత్సవంలో పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ హనుమాండ్ల ఝాన్సిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్థానిక నాయకులు,గ్రామ పెద్దలు, మహిళలు, యువత ఆధ్వర్యంలో పండుగను సంప్రదాయపూర్వకంగా నిర్వహించారు.ఈ సందర్భంగా దేవతల పూజలు,ఊరేగింపు, సాంస్కృతిక కార్యక్రమాలు జరిగినాయి. కార్యక్రమంలో పాల్గొన్న ఝాన్సి రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి పండుగలు మన సంప్రదాయాలను పదిలంగా కాపాడుతాయని,గ్రామస్తుల ఐక్యతను, సంస్కృతిని ప్రతిబింబించే ఈ వేడుకల్లో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని,అలాగే ఎమ్మెల్యే నాయకత్వంలో గ్రామ అభివృద్ధి కోసం తాము కట్టుబడి ఉన్నామని, రహదారులు, తాగునీటి సమస్యలు, విద్యా, ఆరోగ్య రంగాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని,గ్రామస్థుల సమస్యలను అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్ ,స్థానిక ప్రజాప్రతినిధులు ,పార్టీ కార్యకర్తలు,గ్రామ పెద్దలు, మహిళలు, యువత పాల్గొన్నారు.అనంతరం గ్రామస్తులు ఝాన్సిరెడ్డికి పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికి సన్మానించారు.



# భగత్ సింగ్ విగ్రహావిష్కరణ సభను జయప్రదం చేయండి

**నారాయణపేట, విశాలభారతి:**

స్వాతంత్ర సమరయోధులు భగత్ సింగ్ విగ్రహావిష్కరణ బహిరంగ సభను జయప్రదం చేయాలని పి వై ఎల్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కె.కాశీనాథ్,పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షుడు ఎస్.సాయికుమార్ అన్నారు.నారాయణపేట జిల్లా,మక్తల్ డివిజన్ కేంద్రంలో పి డి ఎస్ యుపి వై ఎల్సిపిఐ(ఎంఎల్)మాస్ లైన్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ విగ్రహం ఏర్పాటు చేయడం జరిగింది.ఈనెల 5న సోమవారం రోజు భగత్ సింగ్ విగ్రహావిష్కరణకు సంబంధించిన వాల్ పోస్టర్ జిల్లా కేంద్రంలోనీ సిపిఐ(ఎంఎల్)మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్ )మాస్ లైన్ టౌన్ కార్యదర్శి కెంచె నారాయణ,టియుసిఐ జిల్లా కార్యదర్శి బి నరసింహ,జిల్లా సహాయ కార్యదర్శి ఏ.నరసింహ,పిఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి సౌజన్య ,పివైఎల్ జిల్లా నాయకులు బాలు,పి డి ఎస్ యు జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# భారత్‌పై దాడి చేయాలంటే భయపడాలి

**తరువాయి భాగం**

ఎంఐఎం అధినేత, ఎంపి అసదుద్దీన్ ఓవైసీ అన్నారు. బీహార్ పర్యటనలో ఉన్న అసదుద్దీన్ ఆదివారం ఈస్ట్ చంపారన్ లో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడారు. పహల్గామ్ ఉగ్రదాడి పై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసిన అసదుద్దీన్ ఉగ్రవాదానికి మద్దతు ఇచ్చినందుకు పాక్ పై భారత్ దీటుగా సమాధానం ఇవ్వాలని, ఈ విషయంలో ప్రధాని మోడీ గట్టి చర్యలు తీసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉగ్రదాడిపై పాక్ సిగ్గులేకుండా ఆధారాలు అడుగుతోందని, గతంలో వైమానిక దళ స్థావరంపై దాడి చేసినప్పుడు ఆధారాలు చూపిస్తే ఎందుకు చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. పాకిస్థాన్ తన దేశం నుంచి ఉగ్రవాదులు వచ్చి భారత ప్రజలను చంపుతారని ఎప్పటికీ అంగీకరించదని, భారత్ ను శాంతియుతంగా జీవించనివ్వదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక పహల్గాం ఉగ్రదాడి విషయంలో రాజకీయాలు చేయాల్సిన అవసరం లేదన్నారు.ఉగ్రదాడిలో తన భర్త ప్రాణాలు కోల్పోయిన నేవీ అధికారి వినయ్ నర్వాల్ భార్య హిమాన్షి హిందూ ముస్లిం విషాన్ని వ్యాప్తి చేసేవారికి చక్కని సందేశం ఇచ్చారని తెలిపారు. ఆమె తన భర్తను కోల్పోయానని, కాని ముస్లింలు, కాశ్మీరీలపై హింసను కోరుకోవడం లేదని చెప్పిందని అన్నారు. ఆమె మాటలు భారత ప్రభుత్వం గుర్తుంచుకోవాలన్నారు. దేశాన్ని ఐక్యంగా ఉంచడం కోసం ద్వేషాన్ని కాదు, ప్రేమ,శాంతిని పెంపొందించాలని సూచించారు. భారత్ లో విషాన్ని వ్యాప్తి చేస్తున్న వారు పాకిస్థాన్ ముఖాల్లో చిరునవ్వులు తెస్తున్నారని గుర్తుంచుకోవాలని, ఆ క్రూరమైన వ్యక్తుల ముఖాల్లో చిరునవ్వులు తుడిచేయాలని తాను కోరుకుంటున్నట్లు ఓవైసీ అన్నారు.

## బోనమెత్తిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**దేవరుప్పల, విశాలభారతి:**



కడవెండి గ్రామంలో జరిగిన గంగాదేవికాటామరాజు కళ్యాణానికి హాజరైన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. అక్కడి మహిళలతో కలిసి బోనాన్ని అలంకరించి బోనమెత్తి పూజా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.పాల్గొన్న బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్,మాజీ అధ్యక్షుడు బస్వ మల్లేశ్,గ్రామ శాఖ అధ్యక్షుడు తాటిపెల్లి మహేష్,మాజీ సర్పంచ్ సుడిగెల హనుమంత్, మహిళలు బిఆర్ఎస్ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.







# ఘనంగా రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం

- పోటీలను ప్రారంభించిన కొల్లూరి అమృత సత్తయ్య దంపతులు
- పోటిల్లో పాల్గొంటున్న 18 వాలీబాల్ జట్లు

**పటాన్ చెరు,విశాలభారతి**

అమృత సత్తయ్య కొల్లూరి ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు ఆదివారం సాయంత్రం ఘనంగా ప్రారంభమయ్యాయి. తెల్లాపూర్ మున్సిపాలిటీ ఇంద్రానగర్ పరిధిలోని గద్దర్ సర్కిల్ లో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ టోర్నమెంటులో మొత్తం 18 వాలీబాల్ జట్లు పాల్గొంటున్నాయి. ఈ రాష్ట్రస్థాయి వాలీబాల్ క్రీడా పోటీలను అమృత సత్తయ్య కొల్లూరి ఎడ్యుకేషన్ సొసైటీ వ్యవస్థాపకులు కొల్లూరి అమృత సత్తయ్య దంపతులు అతిథులతో కలిసి క్రీడాజ్యోతిని వెలిగించి ప్రారంభోత్సవం చేశారు. టాస్ వేసి వారు మొదటి మ్యాచ్ ను ప్రారంభించారు. ఈ నెల 6 నుండి 8 వరకు మూడు రోజుల పాటు అమృత సత్తయ్య కొల్లూరు ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం కానున్నాయి. ఈ నెల 8న వాలీబాల్, కబడ్డీ క్రీడా పోటీల ముగింపు కార్యక్రమం నిర్వహించి, విజేతలకు బహుమతులను అందజేస్తారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆస్క్ వ్యవస్థాపకులు కొల్లూరు సత్తయ్య, మాజీ కౌన్సిలర్ కొల్లూరి భరత్, ఏసిపి గంగాధర్, శేరిలింగంపల్లి కార్పొరేటర్ కార్పొరేటర్ రాగం నాగేందర్, కాంగ్రెస్ నేత బూరగడ్డ నగేష్ తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎల్.రవీందర్, వాలీబాల్ సంఘం నాయకుడు ఎల్లయ్య, క్రీడాకారులు, వివిధ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అబ్దుల్లాపూర్ మెట్టు పోలీస్ స్టేషన్ నూతన ఎస్.హెచ్.ఓ గా వై.అశోక్ రెడ్డి

- ఉత్తర్వులు జారీ చేసిన రాచకొండ కమిషనరేట్

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**



రాచకొండ పోలీస్ కమిషనరేట్ ఉత్తర్వుల మేరకు అబ్దుల్లాపూర్ మెట్టు పోలీస్ స్టేషన్ నూతన ఎస్.హెచ్.ఓ గా వై.అశోక్ రెడ్డి ఆదివారం పదవి బాధ్యతలు స్వీకరించారు. గతంలో అశోక్ రెడ్డి సైబర్ క్రైమ్ పిఎస్ లో బాధ్యతలు నిర్వర్తించారు. ప్రస్తుతం అబ్దుల్లాపూర్ మెట్టు ఎస్.హెచ్.ఓ గా ఉన్న బి.అంజిరెడ్డి సైబర్ క్రైమ్ పిఎస్ కి బదిలీ కావడం జరిగింది.



**హయత్ నగర్ సిఐ నాగరాజు గౌడ్ కు శాలువా కప్పి బొకే అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కుంట్లూరు లోని శివ బాలాజీ నగర్ కాలనీ అధ్యక్షులు రెడ్డి రాజు, ఉపాధ్యక్షులు అశోక్ కాలనీ సభ్యులు నజీర్,శ్యామ్,అమర్.. ఈ సందర్భంగా సిఐ గారు మాట్లాడుతూ నాకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినందుకు మీ కాలనీ కమిటీ సభ్యులకు మరియు కాలనీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు అని చెప్పారు..**





# ఆపరేషన్ కగార్ ఆగదు

**తరువాయి భాగం**

చంపేవారితో చర్చలు ఉండవన్నారు. నక్సల్ హింసలో ఎందరో నాయకులు, పోలీసులు, అమాయక గిరిజనులు చనిపోయారన్నారు. కరీంనగర్ జిల్లా కొత్తపల్లిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మావోయిస్టుల పై నిషేధం విధించిందే కాంగ్రెస్ పార్టీయేనని చెప్పారు. తుపాకీ చేతపట్టి అమాయకులను పొట్టనపెట్టుకున్న వాళ్లతో చర్చలు ఉండవన్నారు. కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ సహా ఎంతో మంది నాయకులను మందుపాతరలు పెట్టి చంపారు. అమాయక గిరిజనులను ఇన్‌ఫార్మర్ల నెపంతో అన్యాయంగా కాల్చిచంపి ఎన్నో కుటుంబాలకు మానసిక క్షోభ మిగిల్చారు. అందువల్ల తుపాకీ వీడనంత వరకు వారితో చర్చల ఊసే ఉండదని స్పష్టం చేశారు. పాస్‌పోర్టు లేని విదేశీయులను గుర్తించి పంపిస్తున్నామన్నారు. పాకిస్థాన్ పౌరులను గుర్తించి వెనక్కి పంపే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదేనని, వారు కేంద్రంతో సహకరించాలన్నారు. రోహింగ్యాలపై కాంగ్రెస్ తన వైఖరి ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. శాంతి భద్రతల సమస్యను రాజకీయం చేయడం సరికాదన్నారు. కేంద్ర ప్రభుత్వ కులగణన నిర్ణయం చారిత్రాత్మకమని తెలిపారు. దానిని కాంగ్రెస్ విజయంగా చెప్పుకోవడం విడ్డూరమన్నారు. కాంగ్రెస్ కులగణన సర్వేకు, మోదీ కులగణనకు పొంతనే ఉండదని వెల్లడించారు. కాంగ్రెస్ కులగణనతో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని, బీసీల జనాభాను తగ్గించి చూపారు. కాంగ్రెస్ మాయమాటలను జనం నమ్మడం లేదని, ఆరు గ్యారంటీల అమలులో వైఫల్యాన్ని పక్కదోవ పట్టించేందుకే ఆ పార్టీ డ్రామాలడుతున్నదని విమర్శించారు.



# ప్రపంచ యాత్రికుడు అన్వేశ్ కేసు నమోదు

**తరువాయి భాగం**

మెట్రో ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి, ఐఏఎస్ అధికారులు శాంతికుమారి, దాన కిశోర్, వికాస్‌రాజు తదితరులు హైదరాబాద్ మెట్రోలో బెట్టింగ్ యాప్‌ల ప్రచారం పేరుతో 300 కోట్లు కొట్టేశారంటూ ఓ వీడియో ద్వారా అవాస్తవ, తప్పుడు సమాచారం ప్రచారం చేస్తున్నారంటూ పోలీసులు సుమోటోగా ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.డీజీపీ జితేందర్ ఆధ్వర్యంలో ఏడుగురు అధికారులతో కలిసి రూ.300 కోట్లు దోచేశారని డీజీపీపైనా అన్వేశ్ ఆరోపణలు చేశాడు. ఈ వీడియోలో ప్రస్తావించిన సమాచారం పూర్తిగా అవాస్తవం.300 కోట్ల లంచం తీసుకుని మూడు బెట్టింగ్ యాప్‌లను ప్రోత్సహించారని, కనీసం ఆధారాల్లేకుండా డీజీపీతో పాటు సీనియర్ అధికారులు ఎన్వీఎస్‌రెడ్డి, శాంతికుమారి, దాన కిషోర్, వికాస్ రాజు తదితరుల పేర్లు ప్రస్తావించారు. 'దేశానికి వ్యతిరేకంగానూ కొన్ని వ్యాఖ్యలున్నాయి. ప్రజల్లో గందరగోళం సృష్టించాలనే ఉద్దేశంతో ప్రభుత్వ అధికారులు, చట్టబద్ధమైన సంస్థల ప్రతిష్టను దెబ్బతీసేందుకు, పరువుకు భంగం కలిగించేలా వీడియో ఉంది. అధికారుల విశ్వసనీయతను దెబ్బతీసేలా, ప్రభుత్వం మీద వ్యతిరేకత, ద్వేషాన్ని కలిగించేలా వీడియో ఉంది. తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసేలా ఉన్న వీడియో చేసిన కంటెంట్ క్రియేటర్ అన్వేశ్ మీద చర్యలు తీసుకోవాలని' ఫిర్యాదులో పేర్కొన్నారు. అన్వేష్ ప్రపంచంలోని వివిధ దేశాల్లో పర్యటిస్తూ అక్కడి విశేషాలతో వీడియోలు చేస్తూ విశేష ఆదరణ పొందిన విషయం తెలిసిందే.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
ఆదివారం,
05.05.2025
హైదరాబాద్
epaper:vishalabharathi.com
www.vishalabharati.com



## చిన్నారిని ఆశీర్వదించిన ఝాన్సీ రెడ్డి



**దేవరుప్పుల, విశాలభారతి:** మండల కేంద్రంలోని అక్షర గార్డెన్లో కాంగ్రెస్ నాయకులు శ్రీదేవివెంకన్న కూతురు పుష్పలంకరణ వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించిన పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి, వారి వెంట మండల పార్టీ అధ్యక్షులు నల్లా శ్రీరామ్, మండల ముఖ్యనాయకులు, పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు, తదితరులు, ఉన్నారు.



# ఒక్క చిరునవ్వుతో సర్వ రోగాలు దూరం

- నవ్వడం ఒక భోగం, నవ్వించడం ఒక యోగం, నవ్వకపోవడం ఒక రోగం

**సూర్యాపేట, విశాలభారతి:** నవ్వుతో సర్వ రోగాలను దూరం చేయవచ్చు అని నవ్వడం ఒక భోగం, నవ్వించడం ఒక యోగం, నవ్వకపోవడం ఒక రోగమని సూర్యాపేట ఉన్నత యోగా శిక్షణ కేంద్రం యోగా గురువు చాడ పాపిరెడ్డి తెలిపారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సూర్యాపేట ఉన్నత యోగా శిక్షణ కేంద్రంలో ప్రపంచ నవ్వుల దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందుగా "లాఫింగ్ యోగ సేవ క్లబ్" ఏర్పాటు చేసి ప్రోహత్సహిస్తున్నటువంటి మరికంటి వెంకట్ ఖమ్మం వారికి ధన్యవాదాలు తెలియజేస్తూ నవ్వడం ద్వారా శరీరంలో కండరాలు,నరాలు, అవయవాలు ఉత్తేజితం పొందుతాయన్నారు. దీర్ఘకాల వ్యాధులతో బాధపడేవారికి నవ్వు దివ్య ఔషధంలా, చికిత్సలా పనిచేస్తుందని,జీవితంలో ఎక్కువగా నవ్వడం వల్ల సగటున ఏడేళ్లు ఆయుస్సు పెరుగుతుందనీ తెలిపారు.దుష్ప్రభావాలను తగ్గించడంలో పాటు రక్త సరఫరా మెరుగుపరచడానికి, ఉత్సాహాన్ని పెంపొందించడానికి నవ్వు తోడ్పడుతుందనీ తెలిపారు. మనిషి సంతోషానికి, ఆనందానికి సహజమైన వ్యక్తీకరణ నవ్వుఅని, మన నుంచి వచ్చే చిరునవ్వు ఎదుటివారిని ఆకర్షించుటమే కాకుండా శత్రువుకు సైతం కోపాన్ని తగ్గిస్తుందని తెలిపారు. ఈ సృష్టిలో పైసా ఖర్చు లేనిది చిరునవ్వు మాత్రమే నని, నవ్వుతూ 10 మందిని నవ్విస్తుంటే ఏ సమస్యలు రావని పెద్దలు చెప్తారనీ తెలిపారు. మీరు నవ్వడం వల్ల మీ చుట్టూ ఉన్న వారికి ఆరోగ్యకరమైన సమాజాన్నీ ఇవ్వగలుగుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంత్ నిరంకార్ సంస్థ జిల్లా అధ్యక్షురాలు కడారి,సరళ ప్రతిభ కాలేజ్ కరస్పాండెంట్ వెంకట్ రెడ్డి, మల్లారెడ్డి, సుధాకర్, సుదర్శన్ రెడ్డి,మమత, కళ్యాణి, గోరంట్ల శ్రీనివాస్, కే. సైదులు, పద్మ,శ్వేత, లింగయ్య, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనాథ్, త్రిశూల, రవీంద్ర చారి, దివ్య, తదితరులు పాల్గొన్నారు.

# పాపన్న గౌడ్ విగ్రహ నిర్మాణ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



**గడేపల్లి, విశాలభారతి:** గౌడ జాతి ముద్దు బిడ్డ బహుజన పోరాట యోధుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ నిర్మాణ కమిటీని ఈరోజు పొనుగోడు గ్రామంలో ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షునిగా అనంతు కర్ణాకర్ గౌడ్ ,ప్రధాన కార్యదర్శి నెలపట్ల అశోక్ గౌడ్,కోశాధికారి పోలంపల్లి మహాఆంజనేయులు గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బానిస బ్రతుకులు వొద్దని బహుజన రాజ్యాధికారాన్ని సాధించాలని పన్నెండు మంది సైన్యాన్ని పన్నెండు వేల మంది సైన్యంగా ఏర్పర్చి మొఘలాయి పెత్తనాన్ని ధిక్కరించి ఢిల్లీ పీఠాన్ని గడగడలాడించిన ఘనుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. సమ సమాజ స్థాపన కోసం తన ప్రాణాన్ని తేజించిన గొప్ప పోరాట యోధుడన్నారు.గోల్కొండ కోటని ఏలిన బహుజన చక్రవర్తి విగ్రహ నిర్మాణ ఏర్పాటు గౌడ మరియు బహుజన సమాజం అధికంగా కలిగిన పొనుగోడు గ్రామంలో ఏర్పాటు కృషి చేయడం మా అదృష్టం అన్నారు.ఈ కార్యక్రమంలో నూతనంగా ఏర్పడిన కమిటీలో గౌరవ అధ్యక్షులు బత్తిని రాంబాబు గౌడ్, చామకూరీ అంజి గౌడ్,ఉపాధ్యక్షులు కానుగు గురుస్వామిగౌడ్ ,విరమళ్ల సాయి గౌడ్ ,మండవ రవి గౌడ్,కార్యదర్శులుగా బండి విజయ్ గౌడ్,రాయికింది గురునాథం గౌడ్,గుడిపూరీ శోభన్ గౌడ్,సంయుక్త కార్యదర్శులుగా అనంతు శ్రీనివాస్ గౌడ్, సోమగాని వెంకన్న గౌడ్,కార్యవర్గ సభ్యులు మెలుసు ఉపేందర్ గౌడ్,బత్తిని శివ గౌడ్ ,బూర రవి గౌడ్,పోలంపల్లి సైదులు గౌడ్,కారింగుల సతీష్ గౌడ్,అనంతు సతీష్ గౌడ్,మామిడి నాగరాజు గౌడ్, నెలపట్ల సైదులు గౌడ్, లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యువజన నాయకులు అంజనేయులు,నాగయ్య,మహేష్, గోపి,అజయ్,గురుస్వామి, వీరస్వామి,శివ గురుస్వామి,బాల సైదులు,పవన్,నవీన్,రాకేష్, వీరబాబు,నాగరాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మైనర్స్ కు వాహనాలు ఇవ్వొద్దు

- ఒకసారి మైనర్ డ్రైవింగ్ కేసు నమోదైతే 25 సంవత్సరాల వరకు డ్రైవింగ్ లైసెన్స్ రాదు.
- మైనర్ డ్రైవింగ్ కు గరిష్ఠంగా 25 వేల రూపాయల జరిమానా.
- కొత్త నిభందనలు మేరకు కఠిన చర్యలు ఉంటాయి.
- కె.నరసింహ ఎస్పి సూర్యాపేట జిల్లా.



**సూర్యాపేట,విశాలభారతి:** పిల్లలకు వాహనాలు ఇవ్వడం ప్రమాదం అని, రోడ్డు నిభందనలు, మోటారువాహన చట్టం ప్రకారం మైనర్స్ వాహనాలు నడపడం నిషేదం అని, మైనర్స్ డ్రైవింగ్ చేస్తూ ఒకసారి పట్టుబడితే వారికి 25 సంవత్సరాల వయస్సు వచ్చే వరకు డ్రైవింగ్ లైసెన్స్ ఇవ్వడం కుదరదని జిల్లా ఎస్పి నరసింహ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రోడ్డు భద్రత ప్రమాదాల నివారణలో భాగంగా ప్రభుత్వాలు కఠిన చట్టాలను, నిబంధనలను రూపొందించాయన్నారు. ప్రభుత్వ నిబంధనలను పోలీసు శాఖ పటిష్టంగా అమలు చేస్తుందని తెలిపారు. కొత్త నిబంధనల ప్రకారం మైనర్ డ్రైవింగ్ కు గరిష్ఠంగా 25 వేల రూపాయల వరకు జరిమానా ఉంటుందని, తల్లిదండ్రులను కూడా కోర్టులో హాజరు పరుస్తామన్నారు. డ్రైవింగ్ చేస్తూ మైనర్స్ ఒకసారి పట్టుబడితే వారి వివరాలను రవాణా శాఖ వారికి పంపుతామని హెచ్చరించారు. మైనర్లు డ్రైవింగ్ చేస్తు దొరికితే తల్లిదండ్రులు లేదా వాహన యజమానులపై చర్యలు ఉంటాయని, లైసెన్స్ సీజ్ చేయడం, భారీగా జరిమానా విధించడం, జైలుకు పంపడం జరుగుతుందన్నారు. 25 ఏళ్ల వయసు వచ్చే వరకు మైనర్ డ్రైవింగ్ లైసెన్స్ పొందడానికి అవకాశం ఉండదు అన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ప్రతిరోజూ వాహనాలు తనిఖీ చేస్తున్నామని, పట్టుబడ్డ మైనర్స్ కు కౌన్సిలింగ్ ఇస్తున్నామని, ఇకనుండి నూతన నిభందనలు ప్రకారం చర్యలు ఉంటాయన్నారు. కాబట్టి, మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా, మైనర్ల డ్రైవింగ్‌ను ప్రోత్సహించకుండా తల్లిదండ్రులు, వాహన యజమానులు బాధ్యత వహించాలని ఎస్పి నరసింహ సూచించారు.

# రైతులకు భోజన వసతి



**ఆమనగల్లు,విశాలభారతి:** ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ యార్డులోని కొనుగోలు కేంద్రానికి దాన్యం తీసుకు వస్తున్న రైతులకు మధ్యాహ్నం భోజన వసతి ఏర్పాటు చేస్తున్నట్లు మార్కెట్ చైర్పర్సన్ యాట గీతా నర్సింహ్మ తెలిపారు. వేసవి నేపథ్యంలో రైతులకు సౌకర్యంగా ఉండేందుకు సొంత డబ్బుతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఆమనగల్లు మార్కెట్ యార్డులో ఆదివారం గీతా నర్సింహ్మ విలేకరులతో మాట్లాడుతూ.. వేసవి ముగిసే వరకు ప్రతిరోజు మధ్యాహ్నం మార్కెట్ యార్డు ఆవరణలో రైతులకు భోజన సదుపాయం కల్పించడం జరుగుతుందన్నారు. సోమవారం నుండి భోజన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకు వస్తున్న రైతులు, వారి వెంట వస్తున్న వారికి సౌకర్యంగా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు గీతా నరసింహ పేర్కొన్నారు. మార్కెట్లో రైతులకు తాగునీటి వసతి కూడా కల్పిస్తున్నట్లు తెలిపారు. మార్కెట్లో రైతులకు మెరుగైన వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె పేర్కొన్నారు. అకాల వర్షాల కారణంగా రైతుల ధాన్యం తడవకుండా అవసరమైన టా ర్పాలిన్లు అందుబాటులో ఉంచడం జరిగింది అన్నారు. మార్కెట్ యార్డ్ పరిధిలోని అన్ని కొనుగోలు కేంద్రాలలో దాన్యం కొను గోళ్లను కూడా వేగవంతం చేసినట్లు చెప్పారు.



# అన్నదాతలకు అవగాహన సదస్సులు

- రైతు ముంగిట్లోకి శాస్త్రవేత్తలు
- వర్షా కాలం ప్రారంభంలోనే రైతులకు వ్యవసాయ అనుబంధ రంగాల అంశాలపై అవగాహన
- యాచారం మండలంలోని గ్రామాల్లో 5 రోజుల పాటు కార్యక్రమాలు

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:** అన్నదాతలకు అవగాహన కార్యక్రమంతోపాటు రైతులకు కేంద్ర ప్రభుత్వ పథకాల కోసం రిజిస్ట్రేషన్ ల కోసమై నేటి నుంచి జూన్ 9వ తారీకు వరకు అవగాహన సదస్సులు నిర్వహించునున్నట్లు మండల వ్యవసాయ అధికారి రవినాథ్ ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ వర్షాకాలం ప్రారంభంలోనే రైతులకు వ్యవసాయ అనుబంధ రంగాల అంశాలపై అవగాహన కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం, ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో వ్యవసాయంలో చోటు చేసుకుంటున్నా మార్పులకు అనుగుణంగా రైతులకు నూతన సాంకేతిక అంశాలపై అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. రైతుల ముంగిట్లోకి శాస్త్రవేత్తలు షెడ్యూల్ ను ఆయన వివరించారు. ఈ నెల 5న గున్గల్, 6న కొత్తపల్లి, 12న మేడిపల్లిన క్కర్త, 13న తక్కళ్ళపల్లి తండా, 20న నల్లవెల్లి, 27న నానక్ నగర్, 30న యాచారం, మొగుళ్ళవంపు, జూన్ 3న నందివనపర్తి, 9న మొండి గౌరెల్లి నజ్దిక్ సింగారం గ్రామాల్లో జరగనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్తలతో పాటు సంబంధిత వ్యవసాయ అధికారులు పాల్గొంటారని పేర్కొన్నారు..

# నీట్ పరీక్షా కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ కె నరసింహ ఐపీఎస్



**సూర్యాపేట, విశాలభారతి:** నీట్ (యూజీ) పరీక్షల సందర్భంగా దురాజ్ పల్లి, ఇమాంపేట వద్ద ఉన్న తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల, తెలంగాణ రెసిడెన్షియల్ మహిళా కళాశాలల నందు పరీక్షా కేంద్రాల వద్ద ఆదివారం బందోబస్త్ ఏర్పాట్లను జిల్లా ఎస్పి నరసింహ ఐపీఎస్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ఉండేందుకు ప్రత్యేక ట్రాఫిక్ సిబ్బందిని నియమించామని చెప్పారు.ఎస్పీ వెంట అదనపు ఎస్పి నాగేశ్వరరావు , సూర్యాపేట ఆర్డీవో, సూర్యాపేట డిఎస్పి పార్థసారథి , చివ్వేంల ఎమ్మార్వో కృష్ణ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగభూషణ రావు, పరీక్ష నిర్వహణ అధికారులు ఉన్నారు.



# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

- సూర్యాపేట జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్.

**సూర్యాపేట, విశాలభారతి:** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని సూర్యాపేట జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్ అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రం టీటీడీ కళ్యాణ మండపంలో జరిగిన ఉమ్మడి నల్గొండ జిల్లా అండర్ 15, 9 విద్యార్థులకు నిర్వహించిన చెస్ పోటీలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెస్ ఆడడం వలన విద్యార్థుల్లో నైపుణ్యత పెరుగుతుందని తెలిపారు.క్రీడల్లో పాల్గొనడం వలన మానసిక ఉత్తేజం కలిగి జీవితంలో క్రమశిక్షణతో మెలిగి ఉంటారన్నారు. చెస్ క్రీడలతో మనస్సుకు ఉల్లాసం కలుగుతుందని తెలిపారు. త్వరలోనే విద్యానగర్లో ఉచితంగా చేస్తూ నేర్పించడానికి సమ్మర్ క్యాంపు నిర్వహిస్తామని తెలిపారు. అందరు 15 బాలుర విభాగంలో ప్రథమ బహుమతి లోకమాన్య చారి, ద్వితీయ బహుమతి అఖిలేష్, తృతీయ బహుమతి గౌతమి, అదర్ 15 బాలికలు ప్రథమ బహుమతి రమ్య, ద్వితీయ బహుమతి ఇందిరా, తృతీయ బహుమతి సాయి సాత్విక, గెలుపొందారు. అనంతరం గెలుపొందిన విజేతలకు షీల్డ్ మెమొంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి సతీష్ కుమార్, కోశాధికారి మురళి, గండూరి శ్రీధర్, దేవరశెట్టి శ్రీకాంత్, వెంకట మురళి, నరసింహ రావు, రాజశేఖర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# టియూడబ్ల్యూజే రంగారెడ్డి జిల్లా సంయుక్త కార్యదర్శిగా ఆంజనేయులు

**మహేశ్వరం, విశాలభారతి:** టియూడబ్ల్యూజే (ఐజేయూ) రంగారెడ్డి జిల్లా సంయుక్త కార్యదర్శిగా బొల్లంపల్లి ఆంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మహేశ్వరం నియోజకవర్గం ప్రజాతంత్ర దిన పత్రిక రిపోర్టర్ గా ప్రస్తుతం పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ.. దాదాపు 2008 నుంచి ప్రజాశక్తి, ఈనాడు, ఆంధ్రభూమి వంటి వివిధ పత్రికలో పనిచేస్తున్న నాటి నుండి టియూడబ్ల్యూజే సంఘంలో సభ్యత్వం తీసుకొని, క్రియాశీలకంగా పని చేస్తున్నట్లు చెప్పారు. దీర్ఘకాలంగా పని చేస్తున్న కారణంగా సంఘం పెద్దలు గుర్తించి నాకు రంగా రెడ్డి జిల్లా టియూడబ్ల్యూజే సంయుక్త కార్యదర్శిగా అవకాశం కల్పించినట్లు చెప్పారు. ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర కార్యదర్శి, రంగా రెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు కే.శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు సలీం పాషా, ప్రధాన కార్యదర్శి మేకల సత్యనారాయణతో పాటు అందుకు పూర్తి సహాయ సహకారాలు అందించిన రంగా రెడ్డి జిల్లా జర్నలిస్టు యూనియన్ మాజీ అధ్యక్షుడు ఆనంతుల శ్రీనివాస్ కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాను. రాష్ట్ర నాయకత్వం సూచనలు, సలహాలు, ఆదేశాల మేరకు జర్నలిస్టుల సమస్యలపై రాజీ లేని పోరాటం చేస్తానని హామీ ఇస్తున్నట్లు చెప్పారు.



# అనాథవృద్ధ శరణాలయంలో చింత ఉపేందర్ జన్మదిన వేడుకలు

**దేవరుప్పుల, విశాలభారతి:** మండల యువజన నాయకుడు చింత ఉపేందర్ తన జన్మదిన వేడుకలను మండలంలోని సీతారాంపురం గ్రామంలో ఉన్న అనాథ వృద్ధ శరణాలయంలో కేకును కోసి ఘనంగా జన్మదిన వేడుకలను జరుపుకున్నాడు. అనంతరం మండల యువజన నాయకులు చింత ఉపేందర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి మిఠాయిలు,పండ్లు పంపిణీ చేశారు.

# శ్రీ కంఠమహేశ్వర స్వామి ఉత్సవాలు ముగింపు

**నర్సింహులు పేట, విశాలభారతి:** మండలంలోని పడమటి గూడెం గ్రామంలోని గత కొద్ది రోజులుగా జరుగుతున్న ఈ కంఠమహేశ్వర స్వామి ఉత్సవాలు ఆదివారంతో ముగిసాయి. పెద్ద గౌడ్ చిన్న గౌడ్ మల్లయ్య మురళి. ఆధ్వర్యంలో 16 రోజుల పండగ చేసి ముగింపు కార్యక్రమం చేశారు. గత కొద్దిరోజులుగా పడమటిగూడెం గ్రామం ఓం నమశివాయ నామస్మరణలో మునిగిపోయింది. గౌడ కులస్తుల ఎక్కువగా ఉండడంతో బంధువుల రాకతో గ్రామంలో అంగరంగ వైభవంగా కంఠమహేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం జరిగింది. గౌడ కులస్తులంతా ఐక్యంగా ఉంది శ్రీ కంఠమహేశ్వర స్వామి ఉత్సవాలను జయప్రదం చేశారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
ఆదివారం,
05.05.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com


## ప్రథమ వర్ధంతికి హాజరైన పాలకుర్తి ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి



**కొడకండ్ల, విశాలభారతి:**

జనగామ జిల్లా కొడకండ్ల మండల కేంద్రంలో మాజీ ఈజీఎస్ స్టేట్ డైరెక్టర్ అందె యాకయ్య తండ్రి అందె మల్లయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా పాలకుర్తి ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి మరియు మంద కృష్ణమాదిగ మండల పార్టీ అధ్యక్షుడు సురేష్‌నాయక్ ముఖ్య కార్యకర్తలు నాయకులు ప్రజా ప్రతినిధులు బంధుమిత్రులు పాల్గొని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



# బీసీల హక్కులపై కాంగ్రెస్ దాడి

- చరిత్ర అంతా కుట్రల పుటలు

**విశాలభారతి,భీమదేవరపల్లి :**

బహుజనుల హక్కుల కోసం నినదించే కాంగ్రెసు పార్టీ - ఆచరణలో మాత్రం బీసీలను పక్కనబెట్టి, వెనుకబడిన వర్గాల ఎదుగుదలను అణిచివేస్తుందని మండల అధ్యక్షులు శ్రీ రామోజు శ్రీనివాస్ ఆరోపించారు. బీసీలకు తీపి కబురు అని చెప్పిన కాంగ్రెస్... అమలు విషయంలో మాత్రం బీసీలకు గుదిబండగా నిలిచిన వాస్తవాలను ఇప్పుడు ప్రజలు గట్టిగా ప్రశ్నిస్తున్నారని అన్నారు. బీసీ వర్గాల రాజకీయ ప్రాతినిధ్యం, విద్యా అవకాశాలు, ఉద్యోగ రిజర్వేషన్లలో వారి న్యాయహక్కులు - ఇవన్నీ కాంగ్రెస్ పాలనలో నీరుగార్చబడ్డాయని అన్నారు. బీసీల చరిత్ర కాంగ్రెస్ కుట్రల చరిత్ర - అని అన్నారు. ఇప్పటికైనా బీసీలు నిజాలను తెలుసుకొని, తమ హక్కుల కోసం పోరాడాలని అన్నారు.

**మోడీ నిర్ణయం చారిత్రాత్మకం: బీజేపీ నేతలు**

బీజేపీ నాయకులు కులగణన నిర్ణయాన్ని చారిత్రాత్మకంగా అభివర్ణిస్తున్నారు. వారు కాంగ్రెస్ పార్టీ గతంలో కులగణనపై చర్యలు తీసుకోలేదని విమర్శించారు. ఈ విధంగా, కులగణన నిర్ణయం బీసీ సంఘాలలో ఆనందాన్ని కలిగించింది. వారు ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలుపుతూ, పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కౌన్సిల్ మెంబర్ పైడిపల్లి పృథ్వీరాజ్, జిల్లా నాయకులు ఊసకోయిల కిషన్, మండల నాయకులు దొంగల వేణు, కంకల సదానందం, సిద్ధమల్ల రమేష్, గంప సురేష్, మహిళా మోర్చా నాయకురాలు అంబిర్ కవిత, ములుగు సంపత్, అయిత సాయి, దొంగల రాణా ప్రతాప్, కాలేరు వికాస్, ముద్దసాని వీరన్న, బొల్లంపల్లి శ్యామ్, గద్ద రాజేందర్, సింగం రాజేందర్, రచ్చ జ్ఞానేశ్వర్, బైక్ అఖిల్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.






# ఘనంగా పటాన్ చెరు మున్నూరు కాపు సంఘం

- పాలక మండలి ప్రమాణ స్వీకారోత్సవ ఆత్మీయ సమ్మేళనం
- 'ఎం.కే' మహాలక్ష్మి, 'ఎం.కే' చేయూత పథకాల ప్రారంభం
- హాజరైన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- పాల్గొన్న ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి
- భారీగా తరలి వచ్చిన బంధు మిత్రులు, ఆత్మీయులు




**పటాన్ చెరు,విశాలభారతి**

పటాన్ చెరు డివిజన్ పరిధిలోని మున్నూరు కాపు సంఘం కళ్యాణ మండపంలో ఆదివారం ఏర్పాటు చేసిన పటాన్ చెరు మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవ ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు, ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి పాల్గొన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి మున్నూరు కాపు బంధుమిత్రులు, ఆత్మీయులు, వివిధ పార్టీల నేతలు భారీగా తరలివచ్చారు. ఎన్నికల హామీలో భాగంగా మున్నూరు కాపు సంఘం నూతన పాలకమండలి రూపొందించిన 'ఎం.కే మహాలక్ష్మి' ఎం.కే చేయూత ' పథకాలను ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు.

**మున్నూరు కాపు కులస్తుల సంక్షేమానికి కృషి**
**- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

ప్రస్తుత సమాజంలో కుల సంఘాల పాత్ర గణనీయంగా పెరిగిందని, నియోజకవర్గంలోని అన్ని కుల సంఘాల అభివృద్ధికి పక్షపాతం లేకుండా సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. పటాన్ చెరు పట్టణంలో మెజార్టీ కుల సంఘాల భవనాల నిర్మాణాలకు సొంత నిధులను సైతం అందించడం జరిగిందని గుర్తు చేశారు. భవిష్యత్తులను వారికి అండగా నిలుస్తామని తెలిపారు. కులం అంటేనే బలమని..వారి వారి కులాలలో ఆర్థికంగా వెనుకబడి ఉన్న వారి అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఆడపిల్ల పెళ్లిళ్లకు, మృతి చెందిన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తూ నిర్ణయాలు తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రతి కులంలోనూ వర్గాలు సహజమని, అందర్నీ సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్లు శంకర్ యాదవ్, సపాన దేవ్, బిఆర్ఎస్ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, సంఘం నూతన అధ్యక్షులు బోజయ్య, ప్రధాన కార్యదర్శి రమేష్‌కుమార్, ముఖ్య సలహాదారుడు నర్రా బిక్షపతి, గౌరవ అధ్యక్షుడు బుచ్చయ్య, ఉపాధ్యక్షులు నర్ర రామారావు, కాసాల యాదయ్య, నాయకులు బంటి, సుధాకర్, సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# కడ్తాల్ మండల జర్నలిస్ట్ సంఘం అధ్యక్షుడిగా రామకృష్ణ

- మండల జర్నలిస్టుల ఆధ్వర్యంలో నూతన కార్యవర్గం ఎన్నిక

**ఆమనగల్లు,విశాలభారతి:**

కడ్తాల్ మండల జర్నలిస్టుల సమావేశం ఆదివారం మైసిగండి మైసమ్మ ఆలయం వద్ద నిర్వహించారు. ఈ సమావేశానికి మండలంలోని వివిధ పత్రికల విలేకరులు హాజరయ్యారు. ఈ సమావేశంలో జర్నలిస్టుల సమస్యలపై చర్చించారు. అనంతరం మైసిగండి మైసమ్మ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అదే విదంగా నూతన కార్యవర్గాన్ని ఆలయ నిర్వాహకులు సన్మానించారు. ఈ సందర్భంగా నూతన గౌరవ అధ్యక్షులు తిరుపతి గౌడ్, అధ్యక్షులు రామకృష్ణ మాట్లాడారు. తమపై నమ్మకం ఉంచి తమ ఎన్నికకు సహకరించిన పాత్రికేయ మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు. కడ్తాల్ మండల విలేకరుల సమస్యలు, హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.

**కడ్తాల్ జర్నలిస్ట్ సంఘం ఎన్నిక ఇలా..**

గౌరవ అధ్యక్షులుగా తిరుపతి గౌడ్, అధ్యక్షులుగా రామకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా గిరిధర్, కార్యదర్శిగా సురేందర్ గౌడ్, కోశాధికారిగా మహేష్‌తో పాటు మరి కొందరు సభ్యులుగా ఎన్నుకున్నారు.



# పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ

**ఆమనగల్లు,విశాలభారతి:**

అకాల వర్షానికి తడిసినటువంటి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి ప్రతి రైతును ఆదుకుంటుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి భరోసా నిచ్చారు. అమనగల్లు వ్యవసాయ మార్కెట్ యార్డులో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలుకేంద్రాన్ని స్థానిక నాయకులతో కలిసిపరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తడిసిన వరి ధాన్యం కుప్పలను చూసి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.వర్షానికి ధాన్యం తడవడం బాధాకరమన్నారు. రైతులు అధైర్య పడవద్దని తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఎమ్మెల్యే హామీనిచ్చారు.అంతేకాకుండా ప్రతిపక్ష పార్టీల నాయకులు రైతుల మేలు కోరుతూ మంచి సలహాలు ఇవ్వాల్సింది పోయి ప్రతి విషయాన్ని రాజకీయం చేయడం బాధాకరమన్నారు.మార్కెట్ యార్డులో రైతులకు ఇబ్బందులు జరగకుండా చర్యలు తీసుకోవలాని అధికారులను సూచించారు. పంటలు కోతకు వచ్చిన దశలో అకాల వర్షాలు పడి రైతులను తీవ్రంగా నష్టపరిచిందని, అధికారులచే పంట నష్టాన్ని అంచనా వేయించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. వర్షాలు పడే అవకాశం ఉన్నందున కళ్ళల్లో ఉన్న ధాన్యాన్ని తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ చైర్మన్ యాట గీత, మండల పార్టీ అధ్యక్షులు జగన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కండే పాండు రంగయ్య, అజీమ్,వస్పుల శ్రీశైలం, తాళ్ల రవీందర్, పట్టణ అధ్యక్షులు మానయ్య, నాయకులు అప్పం శ్రీనివాస్, శివలింగం,ఖాదర్, కరీం, మెకానిక్ బాబా,ప్రసాద్,రహీమ్, ఫరిద్, శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

# ఉసిరి చెట్టుకు కల్లు పారడం ప్రకృతి మహిమా? పరమార్ధమా?

- కల్లును కారుస్తున్న ఉసిరి చెట్టు
- చంటయ్యపల్లిలో ప్రకృతి అద్భుతం
- ఆశ్చర్యంలో గ్రామస్తులు



**విశాలభారతి,భీమదేవరపల్లి :**

ఉసిరి చెట్టు నుంచి కల్లు కారుతుంది అంటే నమ్మబుద్ధి అవుతుందా? కానీ మండలంలోని చంటయ్యపల్లి గ్రామంలో ఇదే నిజంగా జరుగుతోంది. ఆదివారం ఉసిరి చెట్టు నుండి ఒక్కసారిగా కల్లు లాంటి పారదర్శక ద్రవం కారడం ప్రారంభమైంది. మొదట దీన్ని చూసిన రైతు తేమ అనుకున్నా, దాని వాసన, రుచి చూసిన తర్వాత ఇది కల్లు అని నిర్ధారించుకున్నారు! గ్రామస్తులు "తాటి చెట్టుకే కాదు... ఉసిరికీ కల్లు వస్తుందా?" అంటూ ప్రతి ఒక్కరూ ఆశ్చర్యంతో చెట్టు వద్దకు వెళ్లి చూస్తున్నారు. ప్రకృతికి నిర్వచనం పెట్టలేమని మరోసారి రుజువు అయ్యింది. సాధారణంగా తాటి, ఈత చెట్లకు మాత్రమే కల్లు వస్తుందని తెలిసిన ప్రజలకు ఇది నిజమైన వింతగా కనిపిస్తోంది. ఈ చెట్టును కొన్ని ఏళ్ల క్రితం నాటినట్టు చెబుతున్న యజమాని అల్లి శ్రీనివాస్, "మొదట మా ఇంటి చెట్టు కాండం దగ్గర చెదురు మదురు తేమగా కనిపించింది. తరువాత రోజులు గడుస్తుండగానే దానిలో నుంచి తాటి కల్లును తలపించే రసం వస్తుండటం గమనించాం," అని తెలిపారు. ఈ చెట్టుకు కల్లు వస్తుండటం వెనుక కారణాలు ఏవైనా ఉండవచ్చు కానీ, ప్రజల ఆసక్తికి మాత్రం ఇది కేంద్రబిందువై మిగిలింది.

# వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

- ఎంఈఓ పాండు



**ఆమనగల్లు,విశాలభారతి:**

1 నుండి 9 వ తరగతి ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఆమనగల్ మండల కేంద్రంలో వేసవి శిక్షణా శిబిరమును ప్రారంభిస్తున్నామని మండలా విద్యాధికారి పాండు తెలిపారు. శిక్షణ శిబిరంలో భాగంగా ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఈనెల 05052025 నుండి 19052025 వరకు ఉదయం 8గంటల నుండి 11 గంటల వరకు శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు . కావున మండలంలోని విద్యార్థిని విద్యార్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు

# నేడు కడ్తాల, ముద్విన్ గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

- గంప వెంకటేష్



**ఆమనగల్లు,విశాలభారతి:**

కడ్తాల సింగల్ విండో సబ్ సెంటర్, ముద్విన్ గ్రామంలో ఆమనగల్ సింగల్ విండో ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు డిసిసిబి డైరెక్టర్, ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా తెలిపారు. ఉదయం 9 గంటలకు కడ్తాలలో.. 9 గంటల 30 నిమిషాలకు ముద్విన్ గ్రామంలో ప్రారంభించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా డిసిసిబి చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి హాజరవుతున్నారని స్థానిక, మండల ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు, వ్యవసాయ అధికారులు, పత్రికా ప్రతినిధులు హాజరు కావాలని ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా తెలిపారు. రైతన్నలు మధ్య దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం నిర్ణయించిన రూ. 2320 మద్దతు ధర కు వరి ధాన్యం ను కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు.



# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**సూర్యాపేట,విశాలభారతి:**

సూర్యాపేట లోని రత్న జూనియర్ కాలేజీ లో 199294 సంవత్సరం లో ఇంటర్మీడియట్ చదివిన విద్యార్థులు 31 సంవత్సరాల తర్వాత ఆదివారం సూర్యాపేట లో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా చదువు చెప్పిన గురువులను సన్మానించుకున్నారు. గురువుల గొప్పతనం జీవితంలో ఎంతో గొప్పది అని విద్యార్థులు తమ జీవితాల్లో జరిగిన మార్పులు, కాలేజీ రోజుల్లో అనుభవాలను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు,వెంకట్ రెడ్డి, గుండా శ్రీను, ఆదినారాయణ, దామెర శ్రీనివాస్, చెన్న కేశవులు, ముప్పారపు నరేందర్, సునీల్ రెడ్డి, ఈశ్వర్, కరుణాకర్, కిరణ్, సత్యనారాయణ, ఈశ్వర్, మాలతి,రజని, కృష్ణవేణి, రంగనాథ్, మహేందర్, నరేందర్ రెడ్డి, విశ్వనాధం, తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామిని దర్శించుకున్న రిటైర్డ్ ఐఏఎస్ అధికారి



పటాన్ చెరు,విశాలభారతి:

పటాన్ చెరు నియోజకవర్గం అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడ గుట్ట శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయాన్ని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి పార్థసారధి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. ఆలయ చైర్మన్ బైసా సుధాకర్ యాదవ్ పార్థసారథిని శాలువాతో సన్మానించారు. ఆయనతో పాటు పైడి ఎల్లారెడ్డి, కసిరెడ్డి వెంకటరెడ్డి, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్, వీరికి అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు.

# GENERAL NEWS



## సమిష్టి సహకారంతో కాలనీల అభివృద్ధి

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్ చెరు,విశాలభారతి

సమిష్టి సహకారంతో కాలనీలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళుతున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని మల్లికార్జున నగర్ కాలనీలో 55 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన నూతన పార్కును ఆయన ఆదివారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ పుష్ప నగేష్ ఆధ్వర్యంలో కాలనీ వాసులు ఎమ్మెల్యేకు ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మల్లికార్జున్ నగర్ కాలనీ అభివృద్ధికి ఎల్లప్పుడు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. దశాబ్ద కాలంగా అపరిష్కృతంగా ఉన్న పార్కు స్థల వివాదాన్ని పరిష్కరించి.. జిహెచ్ఎంసి నిధులతో పార్కును ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కాలనీ సంక్షేమ సంఘం భవనంలో డైనింగ్ హాల్ ఏర్పాటుకు అతి త్వరలో నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పరమేష్ యాదవ్, ఐలేష్, ప్రమోద్ గౌడ్, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రఘురాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి విఠల్, బల్దియ అధికారులు సురేష్, నరేందర్, కాలనీ వాసులు పాల్గొన్నారు.



## భూగర్భ డ్రైయినేజీ పునరుద్ధరణ పనులు ప్రారంభం

- GHMC డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి.

ఎల్బీనగర్ ,విశాలభారతి:

మన్సూరాబాద్ డివిజన్ సూర్యోదయ కాలనీ, హైవే కాలనీలో 17.80 లక్షల వ్యయంతో భూగర్భ డ్రైయినేజీ పునరుద్ధరణ పనులు ఆయా కాలనీ వాసులతో కలిసి జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల క్రితం వేసినటువంటి భూగర్భ డ్రైయినేజీ పైప్ లైన్లు తరచుగా లీకేజ్ కావడంతో, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా డ్రైయినేజీ వ్యవస్థ సామర్థ్యం సరిపోక భూగర్భ డ్రైయినేజీ పునరుద్ధరణ పనులు చేయడం జరుగుతుందని తెలిపారు. డివిజన్లో ఏదైనా సమస్య తలెత్తితే తన దృష్టికి తీసుకురావాలని సత్వరమే పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా కాలనీ వాసులు నర్సిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రఘు యాదవ్, నరసింహ రావు, ప్రభాకర్ రెడ్డి, హరీష్, ఫయాజ్, రామచంద్రారెడ్డి, రవి మరియు బిజెపి డివిజన్ అధ్యక్షుడు హరీష్ రెడ్డి, శ్రీధర్ గౌడ్ పాల్గొన్నారు.



## భవిష్యత్తులో తల సేమియా చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేస్తా

- ఉప్పల శ్రీనివాస్ గుప్తా 53వ జన్మదిన సందర్భంగా మెగా రక్తదాన శిబిరం.
- రక్తదాతలను అభినందించిన ఉప్పల శ్రీనివాస్ గుప్తా,దుద్దెల శ్రీనివాస్.

ఎల్బీనగర్,విశాలభారతి:

ఐవీఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త 53 వ జన్మదిన సందర్భంగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ టూరిజం కార్పొరేషన్ డెవలప్మెంట్ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త,జైళ్ల శాఖ హైదరాబాద్ రేంజ్ డిఐజి దుద్దెల శ్రీనివాస్ లు మాట్లాడుతూ తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం రక్తదానానికి ముందుకు వచ్చిన రక్తదాతలందరికీ అభినందనలు తెలియజేస్తూ ప్రశంస పత్రాలను,స్టీల్ వాటర్ బాటిల్స్ ను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ తన జన్మదినానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తూ భవిష్యత్తులో తల సేమియా చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేస్తామని రక్తదాతల సమూహం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ సంయుక్తంగా ఇప్పటివరకు 3 వేల యూనిట్ల రక్తాన్ని చిన్నారుల కోసం అందజేయడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చిన్నారుల ప్రాణాల కాపాడడం కోసం మరిన్ని రక్తదాన శిబిరాలను నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో రక్తదాతల సమూహ అధ్యక్షుడు జమీల్ హైమద్,ఉపాధ్యక్షులు పర్శ వెంకటరమణ,వాసవి క్లబ్ అధ్యక్షుడు నాగభూషణం, కార్యదర్శి ఉప్పల సాయినాథ్,కోశాధికారి రెడ్డి శెట్టి నాగభూషణం,మాజీ డిప్యూటీ గవర్నర్ దుద్దెల విశ్వప్రసాద్,అంతర్జాతీయ వాసవి క్లబ్ కోఆర్డినేటర్ బాశెట్టి నాగేశ్వర్, బచ్చు చంద్రశేఖర్,పబ్బు యాదగిరి, రెడ్ శెట్టి వెంకటేశంలు పాల్గొన్నారు.







## కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి పట్టుగొమ్మలు

- సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్దాం
- రానున్న స్థానిక సంస్థ ఎన్నికలలో సత్తా చాటుదాం
- కాంగ్రెస్ నేత నీలం మధు ముదిరాజ్
- సంగారెడ్డి జిల్లా కార్యవర్గ సమావేశం

పటాన్ చెరు,విశాలభారతి:

కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి పట్టుగొమ్మలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఆదివారం సంగారెడ్డిలోని ఒక ప్రైవేట్ హోటల్లో జిల్లా డీసీసీ ప్రెసిడెంట్, టీజిఐఐసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన జిల్లా స్థాయి కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మంత్రి దామోదర రాజనర్సింహ, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, జిల్లా అబ్జర్వర్లు పరిగి ఎమ్మెల్యే రామమోహన్ రెడ్డి, దయాకర్, మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ ఇంచార్జ్ చంద్రశేఖర్, స్పోర్ట్స్ చైర్మన్ శివసేన రెడ్డి, సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, నర్సాపూర్ ఇంచార్జ్ రాజిరెడ్డి గార్లతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తూ సంక్షేమ పథకాల అమలు చేస్తుందని తెలిపారు. దశాబ్దాలుగా పరిష్కారం కాని సమస్యలను సైతం పరిష్కరిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. తెలంగాణలో చేపట్టిన బీసీ కులగణన ను ఆదర్శంగా తీసుకొని దేశవ్యాప్తంగా జనగణనతో పాటు కులగణన చేపట్టేలా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. బీసీ రిజర్వేషన్లతో పాటు ఎస్సీ వర్గీకరణ కు అనుకూలంగా అసెంబ్లీలో తీర్మానం చేపట్టిన విషయాన్ని వారు గుర్తు చేశారు. దానికి తోడు ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలలో అనేక హామీలను ఇప్పటికే అమలు చేస్తున్నామని వివరించారు. ఈ విషయాలన్నీ క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకుని వెళ్లి పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

కష్టపడ్డ ప్రతి కార్యకర్తకి పార్టీ గుర్తించి పెద్దపీట వేస్తుందని వారు భరోసా ఇచ్చారు. త్వరలో గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు చేపట్టనున్న పార్టీ పదవులు భర్తీ లో కష్టపడ్డ కార్యకర్తలకు తప్పకుండా న్యాయం జరుగుతుందని కార్యకర్తలకు భరోసా కల్పించారు, రానున్న స్థానిక ఎన్నికలలో కష్టపడి పనిచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఉజ్వల్ రెడ్డి, కాట సుధా గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా,మండల,గ్రామ నాయకులు,కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## "నేటి నుండి రైతు నమోదు కార్యక్రమం"

- కేంద్ర ప్రభుత్వం ఆధారిత పథకాల లబ్ధికోసం కార్యక్రమం
- రైతులు సద్వినియోగం చేసుకోవాలి
- యాచారం ఏఓ రవినాథ్

ఇబ్రహీంపట్నం,విశాలభారతి:



నేటి నుండి రైతు నమోదు కార్యక్రమం ప్రారంభమవుతుందని యాచారం మండల వ్యవసాయ అధికారి రావినాథ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు కేంద్ర ప్రభుత్వం ఆధారిత పథకాల లబ్దికోసం తన వివరాలు నమోదు చేసుకోవాలనీ , పట్టా పాస్ పుస్తకము , ఆధార్ కార్డు , మరియు ఆధార్ కార్డుకు లింకు ఉన్న ఫోన్ తో వచ్చి మీసేవలోనైన లేక వ్యవసాయ శాఖ విస్తరణ అధికారి వద్దయినా రైతు నమోదు కార్యక్రమం చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం నేటితో ప్రారంభమై ఈ నెల 31తో ముగుస్తుందని తెలిపారు. దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలి కోరారు.

## మహబూబ్ బాషాకి స్విలర్ మెడల్

విశాలభారతి, ఓయూ:



లాలపెట్ ,ప్రశాంత్ నగర్ కి చెందిన షేక్. మహబూబ్ భాషా (మున్న),కి ఈ నెల 3 ,4 తేదీల్లో కేరళ రాష్ట్రంలోని ఎర్నాకులం గిరి నగర్ స్టేడియంలో పాన్ ఇండియా మాస్టర్స్ పెడరేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన 4వ,జాతీయ వైట్ లిఫ్టింగ్ పోటీల్లో 140 కేజీల విభాగంలో 2వ,బహుమతి (స్విలర్)గెలుపొందారు.లాలలట్ వైట్ లిఫ్టింగ్ కోచ్ హనుమంత్ రాజ్ శిక్షణ పొందుతున్నారు.గతంలో మున్నకి మార్చిలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో గోల్డ్ మరియు ,స్విలర్ బహుమతులు పొందారు.. టెలికాం విభాగంలో భాషా బెంగపెట్ ఏరియాలో మేనేజర్ గా పనిచేస్తున్నారు.పలువురు క్రీడాకారులు ,మిత్రులు,లాలపెట్ వాసులు భాషను అభినందించారు.

## ప్రమాదకరంగా తీగలు

ఆమనగల్లు,విశాలభారతి:



అమనగల్లు పట్టణంలోని అంగడి బజారు లో వ్యాపార దుకాణ సముదయాలపైన విద్యుత్తు తీగలు లోత్తులో ఉండటంతో వ్యాపారస్తులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. తీగలను సరిచేయాలని పలుమార్లు విద్యుత్ అధికారులను విన్నవించినా పట్టించుకోవడం లేదని కిరాణా షాప్ సంఘం అధ్యక్షులు కండె పాండురంగయ్య విద్యుత్ వాపోతున్నారు.లూజు లైన్లుగా మారడంతో వైర్లు కదిలి నిప్పులు చేరిగనట్లు అవుతుందని దాంతో దుకాణాలు షార్ట్ సర్క్యూట్ అయ్యే ప్రమాదం ఉందని భయపడుతున్నారు. విద్యుత్ తీగలు కిందకు వేలాడుతూ ఉండడంతో. గాలి దుమారాలు వచ్చినప్పుడు ఇవి మరింత కిందకు వేలాడుతున్నాయి. ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందో అని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేదని పాత్రికేయ సమావేశం ద్వారా తెలిపారు..



## కామాక్షి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో సామూహిక ఉపనయనాలు

కూకట్ పల్లి, విశాలభారతి:

కామాక్షి బ్రాహ్మణ సంఘం నిజాంపేట్ ఆధ్వర్యంలో హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట్ సెవెన్ హిల్స్ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం సామూహిక ఉపనయనాలను నిర్వహించారు .ఆయా ప్రాంతాలకు చెందిన 9 మంది ఓటుకులకు శాస్త్రవేత్తంగా వేద పండితులు దుర్గా చరణ్ ఉపనయన సంస్కార క్రతువులు నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ మారేపల్లి భువనేశ్వరి అధ్యక్షతన నిర్వహించిన సభలో ప్రముఖ కవి , రచయిత పుట్టమురాజు రామచంద్ర మూర్తి మాట్లాడుతూ హిందూ ధర్మనికి నానాటికి ఎంతో గౌరవం సమాజంలో పెంపొందుతోందన్నారు .సంస్కృతి, ధర్మాన్ని పరిరక్షించడంలో అందరూ సమైక్యంగా ముందుకు తాగాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం గరినెపూడి రాధాకృష్ణ మూర్తి ,ప్రముఖ సినీ నటులు సుబ్బరాయ్ శర్మ,రామా వివేకానంద, డాక్టర్ కావూరి శ్రీనివాస శర్మలు మాట్లాడారు. ఈ సందర్భంగా ఘంటసాల సంగీత సాధనాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన భక్తి గీతాల ఆలపన ఆహుతలను ఎంతగానో అలరించాయి.ఈ కార్యక్రమంలో సుధాకర్ ,నరసింహారావు ,శ్రీనివాస్ , కరుణాకర్,మాణిక్యాలరావు ,శంకర్ ,రామారావు లక్ష్మీనారాయణ వెంకటరమణి, కళ్యాణి, పార్వతి, బాల పరమేశ్వరి,పద్మావతి,కళ్యాణి ,జయశ్రీ ,అనిత ,ఛాయాదేవి, గౌరీ, పి ఆర్ కె మూర్తి కులకర్ణి రామారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నప్రసాద వితరణ నిర్వహించారు

## కీసర ఔటర్ రింగ్ రోడ్డుపై రోడ్డు ప్రమాదం

- అతివేగమే రోడ్డు ప్రమాదానికి కారణం

కీసర, విశాలభారతి:



కీసర ఔటర్ రింగ్ రోడ్డుపై రోడ్డు ప్రమాదం ఇద్దరు మృతి చెందిన సంఘటన కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.వివరాలు ఈ విధంగా ఉన్నాయి మేడిపల్లి కి చెందిన ఆరుగురు మిత్రులు కలిసి TG 07 J 3256 బెలోనా కారులో బీదర్ కి వెళ్లి ఆదివారం తిరిగి మేడిపల్లి కి వస్తున్నారు.పటాన్ చెరువు జంక్షన్ లో ఔటర్ ఎక్కిన వీరు కీసర మీదుగా మేడిపల్లి కి వెళ్తున్న క్రమంలో ముందు వెళ్తున్న నైట్రోజన్ కంటైనర్ ను వెనకాల నుండి అతి వేగంతో వచ్చిన బెలోనా కారు ఒక్కసారిగా డి కొట్టింది .ఈ ప్రమాదంలో డ్రైవర్ యశ్వంత్ తో పాటు చార్లెస్ మృతి చెందరు.కారులో ఉన్న మరో ఇద్దరికి తీవ్రగాయాలు అయ్యాయి. విషయం తెలుసుకున్న ఔటర్ రింగ్ రోడ్డు,కీసర సి ఐ శ్రీనివాస్ పెట్రోల్ మొబైల్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని గాయాలు అయిన వారిని చికిత్స నిమిత్తం ఘాట్ కేసర్ ప్రభుత్వ హాస్పటల్ కి తరలించారు.అనంతరం ప్రమాదంలో మృతి చెందిన మృతదేహాలను పోస్టు మార్టం నిమిత్తం గాంధీ హాస్పటిల్ కి తరలించిన పోలీసులు.ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న కీసర పోలీసులు.

## ఎట్టకేలకు ఫరియా షాక్

జాతి రత్నాలు సినిమాతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చిన ఫరియా అబ్దుల్లా ఆ సినిమాతో మంచి హిట్ ను అందుకుంది. ఆ తర్వాత పలు సినిమాల్లో నటించి నటిగా మంచి పేరు తెచ్చుకున్న ఫరియా అబ్దుల్లా ఆఖరిగా మత్తు వదలరా2 లో కనిపించింది. ఆ సినిమా బ్లాక్ బస్టర్ అయినప్పటికీ ఆ తర్వాత ఫరియా నుంచి మరో సినిమా వచ్చింది లేదు. అయితే తాజాగా ఇప్పుడు ఫరియా ఇన్‌స్టాగ్రమ్ లో చేసిన ఓ పోస్ట్ నెట్టింట వైరల్ అవుతుంది. ఫరియా ఓ ప్రొడక్షన్ హౌస్ నుంచి వచ్చిన ఓ టీజర్ ను తన ఇన్‌స్టాలో షేర్ చేసింది. ది టైటిల్ ఈజ్ హిజ్ నేమ్, అతని ఆటకు రెడీ గా ఉండు. మ్యాడ్‌నెస్ స్టార్ట్ కానుందంటూ ఆ పోస్టర్ కింద రాసి ఉంది. MJM మోషన్ పిక్చర్స్, బురా, సద్ది క్రియేటివ్ ఆర్ట్స్ బ్యానర్లు ఆ సినిమాను సంయుక్తంగా రూపొందిస్తున్నాయి. అమర్ బురా, జయకాంత్, వేణు సిద్ది ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో ఫరియా నటిస్తున్నానని డైరెక్ట్ గా చెప్పకపోయినప్పటికీ ఆ టీజర్ ను ఆమె షేర్ చేయడం వెనుక ఉద్దేశం అదే అని ఆమె ఫ్యాన్స్ అభిప్రాయపడుతున్నారు. మొత్తానికి సంవత్సరం తర్వాత ఫరియా సినిమా ఓకే చేసిందని, ఈ ప్రాజెక్టుతోనే ఫరియా మళ్లీ స్క్రీన్ పైకి రానుందని వారు భావిస్తున్నారు. ఫరియా షేర్ చేసిన ఆ టీజర్ డార్క్ కామెడీ మూవీ అని తెలుస్తోంది. ఫరియా పోస్ట్ ఆమె కంబ్యాక్ ను సూచిస్తే, తెలుగు మూవీ కొత్త పుంతలు తొక్కుతున్న ఈ టైమ్ లో ఆమె కూడా ఒక అధ్యాయంలోకి అడుగుపెట్టినట్టే అవుతుంది. మరి ఈ సినిమా అయినా ఫరియాకు మం





## అవనిగా మెరిసిపోతున్న త్రిష

మెగాస్టార్ చిరంజీవి హీరోగా యంగ్ డైరెక్టర్ వశిష్ట దర్శకత్వంలో తెరకెక్కుతున్న సోషియో ఫాంటసీ సినిమా విశ్వంభర. ఈ సినిమాలో చిరంజీవికి జోడీగా త్రిష నటిస్తోన్న విషయం తెలిసిందే. ఇవాళ త్రిష పుట్టిన రోజు సందర్భంగా చిత్ర యూనిట్ ఆమె పాత్రను పరిచయం చేస్తూ ఓ సరికొత్త పోస్టర్ ను రిలీజ్ చేసింది. విశ్వంభరలో త్రిష అవని పాత్రలో కనిపించనుంది.మేకర్స్ రిలీజ్ చేసిన పోస్టర్ లో త్రిష సంప్రదాయ చీరకట్టులో భలే మెరిసిపోయింది. త్రిష బర్త్ డే సందర్భంగా రిలీజ్ చేసిన ఈ పోస్టర్ కు నెటిజన్లు లైకుల వర్షం కురిపిస్తూ త్రిష కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఇదిలా ఉంటే ఈ సినిమాలో వీఎఫ్ఎక్స్ భారీగా ఉండనున్నట్టు చిత్ర యూనిట్ ఇప్పటికీ క్లారిటీ ఇచ్చింది. చిరూ కెరీర్లోనే భారీ బడ్జెట్ తో రూపొందుతున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. ఓ వైపు షూటింగ్ ను నిర్వహిస్తూనే మరోవైపు పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలను పూర్తి చేస్తూ మేకర్స్ నిర్మాణాన్ని చాలా వేగవంతం చేశారు. విశ్వంభరకు సంబంధించిన డబ్బింగ్ వర్క్ కూడా మొదలుపెట్టినట్టు చెప్తున్నారు. యువి క్రియేషన్స్ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోన్న ఈ సినిమాకు ఆస్కార్ విన్నర్ కీరవాణి సంగీతం అందిస్తున్నారు. ఇదిలా ఉంటే త్రిష, చిరంజీవి కలిసి గతంలో స్టాలిన్ సినిమాలో నటించారు. అప్పట్నుంచి మళ్లీ ఇప్పటివరకు వీరిద్దరూ కలిసి నటించింది లేదు. ఇప్పటికే విశ్వంభర పై మంచి అంచనాలు నెలకొన్నాయి. నాలుగు పదుల వయసులో కూడా త్రిష కెరీర్ పరంగా వరుస అవకాశాలతో దూసుకెళ్తుంది. పొన్నియన్ సెల్వన్ సినిమాలతో సెకండ్ ఇన్నింగ్స్ ను స్టార్ట్ చేసిన త్రిష ఆ తర్వాత పలు స్టార్ హీరోలతో కలిసి నటించింది. ప్రస్తుతం త్రిష విశ్వంభర తో పాటూ థగ్ లైఫ్, సూర్య45, రామ్ సినిమాల్లో నటిస్తోంది.